


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**బుధవారం** ఏప్రిల్ 03,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - బహళ పక్షం తిథి:నవమి మ1.54 రకువారం:బుధవారం(సౌమ్యవాసరే) నక్షత్రం:ఉత్తరాషాఢ సా5.41 వరకుయోగం:శివం మ12.25 వరకుకరణం:గరజి మ1.54 వరకు తదుపరి వణిజ రా12.58 వరకువర్జ్యం:రా9.29 - 11.00 దుర్ముహూర్తము:ఉ11.39 - 12.27అమృతకాలం: ఉ11.30 - 1.03రాహుకాలం:మ12.00 - 1.30 యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 183 వైఎస్ఆర్/కడప బుధవారం 03 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 183 YSR/KADAPA Wednesday, 03 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# అసలు అదేం భాష': రాహుల్ గాంధీపై మోదీ ఆగ్రహం

రుద్రపూర్: ఏప్రిల్ 02 (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై ప్రధాని నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశం అట్టుడుకుతుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రధాని ఖండించారు.అసలు అదేం భాష అని విమర్శించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం రుద్రపూర్‌లో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు.''మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే.. దేశం అట్టుడికిపోతుందని కాంగ్రెస్ యువరాజు వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని 70 ఏళ్లు పాలించిన ఆ పార్టీ పదేళ్ల కిందట అధికారాన్ని కోల్పోయింది. వారు ఇప్పుడు ఇలాంటి మాటలు అంటున్నారు. వాటిని మీరు అంగీకరిస్తారా..? అలాంటి భాష ఆమోదయోగ్యమా..? అవి ప్రజాస్వామ్యయుతమైన మాటలేనా..?" అని మోదీ తీవ్రంగా స్పందించారు.దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో.. ఆదివారం దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన ప్రతిపక్ష 'ఇండియా బ్లాక్' లోక్‌తంత్ర బచావో ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ''ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అంపైర్లపై ఒత్తిడి చేసి.. ఆటగాళ్లను కొనుగోలు చేసి.. కెప్టెన్లను బెదిరించి మ్యాచ్‌లు గెలవవచ్చు. దీనిని క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటారు. మన ఎదుట లోక్‌సభ ఎన్నికలు ఉన్నాయి. అంపైర్లను ప్రధాని మోదీ ఎన్నుకొన్నారు. మ్యాచ్‌కు ముందే మా జట్టులోని ఇద్దరు ఆటగాళ్లను అరెస్టు చేశారు. ఈవీఎంలు, మ్యాచ్ ఫిక్సింగ్, సోషల్ మీడియా, పత్రికలపై ఒత్తిడి లేకుండా వారు 180కి మించి స్థానాలు గెలవడం అసాధ్యం. ఈ ఫిక్సింగ్ ఎన్నికల్లో భాజపా గెలిచి, రాజ్యాంగాన్ని



మారిస్తే.. ఈ దేశం మొత్తం అట్టుడుకుతుంది. గుర్తుంచుకోండి" అని భాజపాపై రాహుల్ విమర్శలు చేశారు.

# త్వరలోనే మరో నలుగురు ఆప్ నేతలు అరెస్ట్:

## మంత్రి అతిషి



ఢిల్లీ: ఏప్రిల్ 02(తరణం బ్యూరో)ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టై జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో ఢిల్లీ మంత్రి అతిషి సంచలన వ్యాఖ్యలు చేశారు.త్వరలోనే మరో నలుగురు ఆప్ నేతలు అరెస్ట్ అవతారని ఆమె చెప్పుకొచ్చారు. దీంతో, ఆమె వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.కాగా, మంత్రి అతిషి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రానున్న రెండు నెలల్లో, లోక్‌సభ ఎన్నికలకు ముందు మరో నలుగురు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు అరెస్టు కానున్నట్లు ఆమె చెప్పారు. ఆ జాబితాతో తనతో పాటు సౌరభ్ భరద్వాజ్, ఆతిషి, దుర్గేశ్ పాఠక్, రాఘవ్ చద్దాలు ఉన్నట్లు వెల్లడించారు. నిన్న ఈడీ తన పేరును, సౌరభ్ భరద్వాజ్ పేరును ఛార్జ్‌షీట్‌లో పేర్కొందన్నారు. కేంద్రంలోని బీజేపీ పాలన పట్ల తమకు భయం లేదని, ఎంత మందిని అరెస్టు చేసినా తమ పోరాటం ఆగదు అని పేర్కొన్నారు.ఇదే సమయంలో తాము కేజ్రీవాల్ సైనికులమని ఆమె అన్నారు. తమ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని, ఆప్ కార్యకర్తలను బీజేపీ జైల్లో వేసినా, ప్రతీ కార్యకర్త మళ్లీ పోరాటం చేస్తూనే ఉంటారన్నారు. ఒక్కరిని జైల్లో వేస్తే పది మంది పోరాడేందుకు పుట్టుకు వస్తారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికీ ఐక్యంగా, బలంగానే ఉంది. ఒకవేళ బీజేపీలో చేరితే తనను అరెస్టు చేయబోరని ఓ నేత చెప్పినట్లు మంత్రి ఆతిషి వెల్లడించారుఇదే సమయంలో సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించగా ఆమె ఘాటు విమర్శలు చేశారు. విపక్ష ప్రభుత్వాలను పడగొట్టడానికి బీజేపీ అనేక రకాల ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేసే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు.

# తిహాడ్ జైల్లో కేజ్రీవాల్.. తొలిరోజు నీరసం, పడిపోయిన షుగర్ లెవల్స్

దిల్లీ: ఏప్రిల్ 02 (తరణం బ్యూరో)మనీ లాండరింగ్ కేసులో అరెస్టైన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైలులో (రిమాండ్ ఖైదీగా) ఉన్న సంగతి తెలిసిందే.ఆయన్ను 148 విస్తీర్ణం కలిగిన సెల్‌లో ఉంచారు. మొదటిరోజు రాత్రి కేవలం కొద్దిసేపు మాత్రమే నిద్రపోయినట్లు జైలు వర్గాలు వెల్లడించాయి.'కేజ్రీవాల్‌ను తిహాడ్ జైలుకు సోమవారం సాయంత్రం 4 గంటలకు తీసుకువచ్చారు. సెల్‌లోకి పంపించే ముందు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అప్పుడు ఆయన రక్తంలో చక్కెర స్థాయి 50 కంటే తక్కువ ఉంది. వైద్యుల సూచన మేరకు ఔషధాలు అందించాం' అని జైలు అధికారులు వెల్లడించారు. జైల్లో ఆయనకు ఓ పరుపు, దుప్పట్లు, రెండు దిండ్లు సమకూర్చినట్లు సమాచారం. మధ్యాహ్నం చాయ్, రాత్రి భోజనంగా ఇంటి నుంచి తెచ్చిన ఆహారాన్ని అందించారు. రాత్రి కొద్దిసేపు కటిక నేలపైనే పడుకున్నారని, అర్ధరాత్రి వరకూ సెల్‌లో అటు, ఇటు తిరుగుతూ కనిపించారని జైలు వర్గాలు వెల్లడించాయి.మంగళవారం ఉదయాన్నే తన సెల్‌లో ధ్యానం చేసుకున్న కేజ్రీవాల్‌కు.. అనంతరం చాయ్, రెండు బిస్కట్లు అందించారు. అనంతరం మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్ లెవల్స్ తక్కువగా ఉన్నాయని, ప్రస్తుతం ఆయన జైలు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం, రాత్రి భోజనంగా ఇంటి నుంచి తెచ్చిన ఆహారాన్ని అనుమతిస్తామని, రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణ స్థితికి వచ్చేవరకు వీటిని కొనసాగిస్తామని చెప్పారు.సెల్ బయట జైలు వార్డర్ (జైలు అధికారి)తోపాటు ఇద్దరు భద్రతా సిబ్బందిని నియమించారు. అత్యవసనర సేవల సిబ్బందినీ సెల్ సమీపంలో సిద్ధంగా ఉంచారు. సీసీకెమెరాల ద్వారా ఆయన్ను ఎప్పటికప్పుడు జైలు అధికారులు



గమనిస్తున్నారు. కోరినవిధంగానే ఆయనకు రామాయణం, భగవద్గీత, 'హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్' అనే పుస్తకాలను అందించారు. దీంతోపాటు ఆయన మెడలో ఉన్న లాకెట్‌నూ అనుమతించారు.నిబంధనల ప్రకారం ఆయన ఆరుగురు వ్యక్తులను కలిసేందుకు అవకాశం ఉంటుంది. ఆయన భార్య సునీత, ఇద్దరు పిల్లలు, వ్యక్తిగత కార్యదర్శి భిభావ్ కుమార్, ఆప్ జనరల్ సెక్రటరీ సందీప్ పాఠక్‌ల పేర్లను కేజ్రీవాల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం తిహాడ్ జైలులో నంబర్ 2 విభాగంలో అరవింద్ కేజ్రీవాల్ ఉన్నారు.

# రాహుల్ గాంధీకి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదు:

## అమిత్ షా



జోధ్‌పూర్: ఏప్రిల్ 02 (తరణం బ్యూరో) ''రాహుల్ గాంధీ నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ సమయంలో లక్షలాది మందిని జైల్లో పెట్టారు. రాజకీయ పార్టీలను నిషేధించారు.కాబట్టి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత రాహుల్‌కు లేదు."అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా(%సాఎత్ రాష్ట్రుష్ట%)తీవ్ర విమర్శలు చేశారు.ఆదివారం దిల్లీలోని రాంలీలా మైదాన్‌లో లోక్‌తంత్ర బచావో (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి) అనే నినాదంతో ప్రతిపక్ష ఇండియా కూటమి ర్యాలీ చేయడంపై షా అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి ఏమైందని సేవ్ డెమోక్రసీ అంటున్నారు. రూ.12 లక్షల మేర కుంభకోణాలు చేస్తేనే కదా మీ నాయకులు జైలుకు వెళ్లింది అని ప్రతిపక్ష పార్టీని ప్రశ్నించారు. ఎన్ని పార్టీలు కలిసినా మళ్లీ మోదీనే ప్రధానిగా గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీని మూడోసారి ప్రధానిని చేసేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆయన తదుపరి పాలనలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తుందన్నారు. యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ.. పదేళ్ల క్రితం యూపీఏ ప్రభుత్వ పాలనలో మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీలు దేశాన్ని అంధకారంలోకి నెట్టారని అమిత్‌షా మండిపడ్డారు. 2014లో ప్రజలు మోదీకి అధికారం కట్టబెట్టిన అనంతరం ఆయన దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించారన్నారు. యూపీఏ హయాంలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చారని వ్యాఖ్యానించారు. రామమందిరం నిర్మాణాన్ని ఎత్తిచూపిన ఆయన, కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల వల్లే అయోధ్యలో రామాలయాన్ని నిర్మించలేకపోయారని విమర్శించారు. 150 ఏళ్ల నాటి చట్టాలను, 100 ఏళ్ల నాటి పార్లమెంట్ భవనాన్ని మార్చామని హోంమంత్రి అన్నారు. దేశ భద్రత గురించి అనేక చర్యలు తీసుకుంటున్నామని భాజపా హయాంలో భారత్‌లో బాంబుపేలుళ్లకు ఎవరూ సాహసించడం లేదని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల గురించి మాట్లాడుతూ ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో కలిసి భాజపా 370 కంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2014లో భాజపా 55శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిందని, అనంతరం 2019లో 61శాతం ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ఈసారి 70శాతం ఓట్లతో హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని తెలిపారు. ''మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం. ప్రస్తుతం దేశంలో ప్రతీ వారం ఒక కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటవుతోంది. ప్రతిరోజూ రూ.16,000 కోట్ల విలువైన యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. 14 కి.మీ. రహదారులను నిర్మిస్తున్నారు. ప్రతీ సెకనుకు ఒక ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇస్తున్నారు. ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించడానికి మేము కృషి చేస్తున్నాము."అని తెలిపారు.''సోనియాగాంధీ తన కుమారుడు రాహుల్ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. మమతాబెనర్జీ తన మేనల్లుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. అలాగే అశోక్ గెహ్లాట్, లాలూ యాదవ్, స్టాలిన్, ఉద్ధవ్ ఠాక్రే తమ కుమారులు సీఎంలు కావాలని ప్రయత్నిస్తున్నారు. భాజపా అలాంటి వంశపారంపర్య రాజకీయాలను ప్రోత్సహించదు"అని అన్నారు.

# అన్నగా కాకపోయినా.. సీఎంగానైనా జవాబు చెప్పాలి:

## సునీత

అమరావతి: ఏప్రిల్ 02 (తరణం బ్యూరో)ఎవరినైనా ఒకసారి మోసం చేయవచ్చని.. పదేపదే చేయలేరనే విషయాన్ని గ్రహించాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత నర్రెడ్డి అన్నారువైఎస్ షర్మిల, తాను ఎవరి ప్రభావంతోనో మాట్లాడుతున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య జరిగాక తనతో తోలుబొమ్మలాట ఆడుకున్నారని వ్యాఖ్యానించారు. గతంలో మిమ్మల్ని గుడ్డిగా నమ్మి చెప్పినట్లు చేయాల్సి వచ్చిందన్నారు. తప్పును గ్రహించానని.. దాన్ని సరిదిద్దుకునే సమయం వచ్చిందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడారు. ప్రజలంతా గ్రహిస్తున్నారని.. వాస్తవాలేంటో వారికి తెలుసన్నారు. హైదరాబాద్, కడపలో తాను అడిగిన ప్రశ్నలకు అన్నగా కాకపోయినా.. సీఎంగానైనా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగన్‌కు సునీత మరికొన్ని ప్రశ్నలు సంధించారు. ఎమోషన్ మాటలతో ప్రతిసారీ అందర్నీ మోసం చేయలేరన్నారు. అవినాష్‌ను ఎందుకు కాపాడుతున్నారు?''వివేకాను చంపిందెవరో దేవుడు, కడప జిల్లా ప్రజలకు తెలుసని అన్నారు. ఆ జిల్లా ప్రజలంటే అందులో మీరు కూడా ఒకరు కదా! అలాంటప్పుడు హత్య ఎవరు చేశారో.. ఎవరు చేయించారో మీకూ తెలిసినట్లే కదా! అది ఎందుకు బయటపెట్టడం లేదు. చెప్పాల్సిన బాధ్యత సీఎంగా మీపై ఉంది. అవినాష్‌రెడ్డిని ఎందుకు కాపాడుతున్నారో సమాధానం చెప్పాలి. ఈ కేసులో ఆయన ప్రమేయం గురించి తెలిస్తే.. ఇంకేమైనా బయటకు వస్తాయని భయపడుతున్నారా? అంతభయం దేనికి?నేరుగా మాట్లాడాలంటే చెప్పండి. నాకు అభ్యంతరం లేదు.. మీ సాక్షి ఛానల్‌కి వస్తా.. డిబేట్ చేద్దాం. నిజానిజాలు బయటకు వస్తాయి. ఎవరేం చెప్తున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారు" అని సునీత



వ్యాఖ్యానించారు.షర్మిల పవర్‌ఫుల్ అవుతుందని జగన్ భయపడ్డారుకడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న వైఎస్ షర్మిలకు సునీత అభినందనలు తెలిపారు. ఆమెను ఎంపీగా పోటీ చేయించాలని తన తండ్రి శాయశక్తులా ప్రయత్నించారని.. ఈ క్రమంలోనే హత్యకు గురయ్యారని చెప్పారు. 2012లో జగన్ జైలుకు వెళితే 15 ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ గెలిచేలా షర్మిల కృషి చేశారన్నారు. మరో ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర చేసినట్లు గుర్తుచేశారు. అంత కష్టపడి వైకాపాను నిలబెట్టిన తర్వాత తను ఇంకా పవర్‌ఫుల్ అవుతుందని భయపడి జగన్ ఆమెను పక్కన పెట్టారన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న షర్మిలకు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు.

# కరణం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన బిజెపి అభ్యర్థుల విజయానికి ఇంటింటి ప్రచారం



(అనకాపల్లి.ఏప్రియల్02, తరణం ప్రతినిధి)తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ విజయానికి స్థానిక గాంధీభవ జంక్షన్ వద్ద ఉన్న నాయి బ్రాహ్మణ వీధిలో కరణం శ్రీనివాసరావు కోట్ని రాంబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో రాష్ట్ర ప్రయోజనాల దృశ్య ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ జనసేన పార్టీ గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్న విషయాన్ని పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి పార్టీ తరపున కమలం గుర్తుపై పోటీ చేస్తున్న సీఎం రమేష్ ను ఓటర్ల లకు కరపత్రాలు ద్వారా వివరిస్తూ ప్రజలపై పన్నుల భారం వేస్తున్న వైసిపిను ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఓడించాలని వాలంటీర్ల ద్వారా బెదిరింపులకు భయపడవద్దని ఎవరైనా మీకు అటువంటి వారి ద్వారా బెదిరింపులు వస్తే మా దృష్టికి తీసుకురావాలని ఇంటి యజమానులకు రెండు పార్టీలు గుర్తులు ఉన్న కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశామని శ్రీనివాసరావు రాంబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తలారి ప్రసాదు మడగల శ్రీనివాసరావు కోట్ని కొండలరావు డొంక దుర్గ నాయుడు ఇల్లపు శ్రీనివాసరావు సబ్బవరం సింహాచలం మామిడి రాధాకృష్ణ కింతాడ కృష్ణ కింతాడ బాలు మల్లవరపు దేవుళ్ళు జనసేన వీర మహిళ స్వాతి జెట్టి నూకరాజు పలక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు అభివృద్దే ధ్యేయంగా మేరిగా మురళీధర్ సేవలు..

## గూడూరు అభ్యర్థి తనయుడు రేవంత్ చక్రవర్తి



నెల్లూరు ఏప్రిల్ 2(తరణం బ్యూరో )గూడూరు అభివృద్ధి ని కోరుకునే మేరిగ మురళీధర్ ను రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు రేవంత్ చక్రవర్తి కోరారు.గూడూరు పట్టణంలోని తొమ్మిదో వార్డులో నిర్వహించిన నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.గూడూరు పట్టణంలోని తొమ్మిదో వార్డులో వైకాపా అద్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు.స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలిసి వారితో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తన తండ్రిని గెలిపించాలని కోరారు. ముందుగా ఆంజనేయ స్వామి విగ్రహంవద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ... గూడూరు అభివృద్దే ధ్యేయంగా వైకాపాకు నిస్వార్ధంగా మేరిగ మురళీ సేవలు అందించారని తెలిపారు. ప్రతి ఇంటిలో జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న అభిమానాన్ని చూస్తున్నామన్నారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, మేరిగ మురళీధర్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోమిడి శ్రీనివాసులు, పెంచలయ్య,గోపి యాదవ్, దయాకర్, వినోద్, రఫీ,మురళీ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్‌సిపి లో చేరిన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఏ వీ సుబ్బారెడ్డి.



మదనపల్లి ఏప్రిల్ 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మేమంతా సిద్ధం బస్సు యాత్ర లో భాగంగా మంగళవారం సత్య సాయి జిల్లా చీకటిమాని పల్లె బస చేసిన ప్రదేశం లో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, రాజంపేట జిల్లా మాజీ అధ్యక్షుడు, ఆప్నా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ వీ సుబ్బారెడ్డి వైయస్సార్‌సిపి లో చేరారు. పార్టీ అధినేత జగన్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైయస్సార్‌సిపి విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. తిరిగి రాష్ట్రం లో వైసీపీ ప్రభంజనం సృష్టించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి ఆకేపాటి, మున్సిపల్ చైర్మన్ పోలా



రాజంపేట.ఏప్రిల్ .2 (తరణం ప్రతినిధి) ఎన్నికల ప్రచారంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకేపాటి అమర నాథరెడ్డి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం రాజంపేట మునిసిపల్ కౌన్సిలర్, అన్నమయ్య జిల్లా వైస్సార్సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు సనిశెట్టి నవీన్ కుమార్ అద్వర్యం లో గాంధీ విగ్రహం సర్కిల్ నుండి ఎన్నికల ప్రచారం ఘనంగా ప్రారంభించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి త్వరలో జరగబోవు ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో తిరిగి జగనన్న అధికారంలోకి వస్తే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందనీ ఓటర్లకు వివరించడం జరిగింది. ప్రజలకు ఎప్పుడు నేను అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవికుమార్, కౌన్సిలర్స్ సూరి, నాయంతుళ్ళ, మున్నా, కాజా, ఆచారి మురళి, ఆర్య వైశ్యసంగం అధ్యక్షులు గ్రందే సత్యం, మాజీ అధ్యక్షులు అశోక్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అన్నపూర్ణ మురళి, పెరకం శంకర్, అవినాష్,రాజేష్, నాగేంద్ర, విద్య, ఎలచురి బాలాజీ, బాలకృష్ణ, మని, గూడూరు హరి, పచ్చిపులుసు ధన, నాటకల రామకృష్ణ, రమేష్, పెంద్యాల మని, అన్నపూర్ణ నరేష్, అన్నం సుబ్బారాయుడు, సని శెట్టి నరసింహ, పెంజూరు సురేష్, దోర్నదుల సురేష్, పదుచరి చంద్ర పెంజూరు వినయ్, హజరత్, కర్ణాటకం విజయ్, కానిశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మూడోసారి వస్తే ఇక ఎన్నికలుండవు...

## పరకాల ప్రభాకర్



కడప ఏప్రిల్ 2(తరణం బ్యూరో ఇన్ చీఫ్ ప్రసాద రావు )కేంద్రంలో మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేసుకునేందుకు బిజెపీ రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. అందుకు అవసరమైన అన్ని అస్త్రాలను సంధిస్తోంది. ఒక వేళ బిజెపీ మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఇవే చివరి ఎన్నికలు అవుతాయి. ఇక ఎన్నికలంటూ ఉండవు. ప్రజాస్వామ్య భారత దేశంలో 2024 ఎన్నికలే చివరి ఎన్నికలు కాకుండా ఉండాలంటే బిజెపీని ఎట్టి పరిస్థితుల్లో ఓడించి తీరాలని ప్రముఖ సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రంలో మరో సారి బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీ వర్గాలకు వ్యతిరేకంగా ప్రకటనలు చేయడానికి వెనుకాడరని, డైరెక్టుగా పార్లమెంట్‌లోనే ప్రకటనలు చేస్తారని చెప్పారు. ఇటీవల విజయవాడలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 'సంక్షోభంలో నవభారతం, ఆర్థిక రాజకీయ పరిణామాలు' అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ బిజెపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను తూర్పార పట్టారు. బిజెపీ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వస్తే ఇటీవల మణిపూర్‌లో బిజెపి నిర్వాకం వల్ల చోటు చేసుకున్న దుర్ఘటనలు ప్రతి రాష్ట్రం, ప్రతి గ్రామంలోకి చొరబడుతాయన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బిజెపీది నూలుపోగంత పాత్ర కూడా లేదన్నారు. అయినా నేడు మేమే దేశ భక్తులమని విర్రవీగుతూ మార్కెటింగ్ చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బిజెపీ ఇలా నూతన పోకడలకు పోవడం నవభారతంలో నూతన లక్షణమని అభివర్ణించారు. బిజెపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల దేశంలో నిరుద్యోగం భారీ పెరిగిపోయిందన్నారు. ఇటీవల 35వేల ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తే దాదాపు 1.24 కోట్ల మంది నిరుద్యోగుల నుంచి దరాఖాస్తులు వచ్చాయన్నారు. భారత దేశంలో సంక్షోభం అనేది ఎంత తీవ్రంగా ఉందో చెప్పడానికి ఇదొక నిదర్శనమని స్పష్టం చేశారు. ఆకలి కేకలు భరించ లేకనే ప్రాణ హాని ఉన్న దేశాలకు కూడా వసలు వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందన్నారు.ప్రాణ హాని ఉందని తెలిసినా ఇజ్రాయేల్, ఉక్రెయిన్ వంటి దేశాలకు పొట్ట చేతపట్టుకొని వెళ్తున్నారనంటే సంక్షోభం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. నిరుద్యోగంపైన, సంక్షోభంపైన మోదీ మోసపూరిత లెక్కలు చెబుతున్నారని విమర్శించారు. ఎవరిని మోసం చేయడానికి ఈ లెక్కలు చెబుతున్నారని ప్రశ్నించారు. దేశంలోని 20 నుంచి 25 ఏళ్ల యువతలో నిరుద్యోగం ఏకంగా 42 శాతానికి పెరిగి పోయిందంటే ఎవరు కారణమని నిలదీశారు. దుర్భరమైన పరిస్థితులు బిజెపి ప్రభుత్వం కల్పించిన నేటి భారత దేశంలో ఉద్యోగం పొందడం అనేది అత్యంత కష్టంతో కూడుకున్న పనిగా మారిపోయిందని, ఇదే విషయాన్ని సెంటర్ ఫర్ ద స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ ఇటీవల నిర్వహించిన సర్వేలో నిర్ధారించారని చెప్పారు. నిరుద్యోగం గురించి బిజెపీ ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదని, దాని గురించిన ఎలాంటి అధికారిక సమాచారం కూడా బయటకు వెల్లడించడం లేదని చెప్పారు. నిరుద్యోగంపై వాస్తవాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. రాజకీయ విమర్శలపై లెక్కలు చెప్పే మోదీ నిరుద్యోగంపైన, కరోనా సయమంలో ఎంత మంది ప్రాణాలు పోగొట్టుకున్నారనే లెక్కలు చెప్ప లేరని, ఎందుకంటే అవి వారికి ప్రాధాన్యం కావని, ఇంత కంటే అమానుషం మరొకటి ఉండదని చెప్పారు.ఆహార ద్రవ్యోల్బణం సగటున 20 శాతానికి చేరిందని ఇది అంత్యంత ప్రమాదకరమని చెప్పారు. దీని వల్ల కుటుంబాలు కూలి పోతున్నాయని, ఆదాయాలు కోల్పోయి బతకలేని దుస్థితిలోకి కూరుకొని పోతున్నాయని ఆవేధన చెందారు. ఇదే సమయంలో మోదీ కార్పొరేట్‌లను సంస్కరించే పనిలో పడ్డారన్నారు. వారికి మేలు చేకూర్చే అంశాలకు ప్రాధాన్యత తీసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ ట్యాక్స్ ఏకంగా 19 శాతం తగ్గించడం, బ్యాంకుల నుంచి తీసుకున్న రూ. 25లక్షల కోట్ల మాఫీ చేశారని చెప్పారు. పెట్టుబడులు, ఎఫ్‌డిఐలు కూడా బాగా తగ్గిపోయాయన్నారు. మోదీ నిర్వాకం వల్ల 30 శాతం నుంచి 19 శాతానికి పెట్టుబడులు పడిపోయాయన్నారు.మోదీ ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్లకు తెర తీసిందని, దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఇదొక పెద్ద కుంభకోణమని చెప్పారు. దేశంలో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిపై మోదీ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులను దుర్మార్గంగా హరించి వేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలపై బిజెపీ విరుచుకు పడుతోందని విమర్శించారు. అడ్డగోలుగా దాడులు జరిపించడం, తద్వారా బడా కాంట్రాక్టులు ఇచ్చిన వారి నుంచి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపీ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుందని ఆరోపించారు. ఇంత పెద్ద ఆర్థిక కుంభకోణాన్ని మోదీ గేట్ అనొచ్చని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శలు గుప్పించారు. ఎలక్టోరల్ బాండ్ల మహిమ వల్లే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ జైల్లో ఉన్నారని, సాక్షులు మాత్రం ఆరాంగా బయట తిరుగుతున్నారని చెప్పారు. ఇంత విధ్వంసానికి పాల్పడుతున్న మోదీ, బిజెపీలపై ప్రజల్లో చైతన్యం తీసుకొని రావలసిన ఆవశ్యకత ఉందని, ఆ బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్‌రావు, ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సంపర దుర్గాశ్రీనివాసరావు, ఏఐసిపి నాయకులు నరహరశెట్టి నరసింహారావు, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరు మాధవరావు తదితరులు ప్రసంగించారు.

# జగనన్నను ముఖ్యమంత్రిగా చేయుడమే మన లక్ష్యం

## - ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి





బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 02(తరణం విలేఖరి) జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన 5 సంవత్సరాల పాటు సంక్షేమమే పరమావధిగా, అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తూ ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని ఎంపీ వైయస్ అవి నాష్ రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాలైన ప్రభు నగర్, కొత్తూరు, పాతూరు గ్రామాల్లో వైసిపి ఎన్నికల ప్రచారాన్ని వచ్చే నెల జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అర్హులైన కుటుంబాలకు లబ్ధిచేకూరిందని, వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అవినీతికి తావు లేకుండా కుల, మత, వర్గ రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి అఖండ మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రిని చేయడానికి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని అన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు నెల నెల ఒకటో తారీఖున తమ ఇంటి వద్దకే వచ్చి పింఛను అందేలా బాధ్యత తీసుకున్న జగనన్నను గెలిపించాలన్నారు. మహత్తరమైన ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం ద్వారా, విద్య, వైద్యం, రైతులు, కార్మికులకు లబ్ధి చేకూరింది అన్నారు. ప్రజల వద్దకేపాలన అందించే దిశగా వివిధ ప్రభుత్వ రంగ శాఖలను సచివాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలందించిన ఘనత కూడా జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. అడుగడుగునా అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తున్నదని టీడీపీ ఒంటరిగా ఎన్నికల బరిలో దిగలేక జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకుని, వైసీపీ ప్రభుత్వం మీద విష ప్రచారం చేయడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రజలు ఏది మంచో ఏది చెడో గమనిస్తున్నారని, సార్వత్రిక ఎన్నికల్లో ఆ మూడు పార్టీలకు సరైన గుణపాఠం చెబుతారని వారు అన్నారు. ఈ పథకాలు నిక్కచ్చిగా అమలు జరగాలని ఆశించే రాష్ట్ర ప్రజలు వైయస్ జగనన్నను మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్లవీటి సుబ్రహ్మణ్యం, ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, జెడ్పీటీసీ రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సహకార పరపతి బ్యాంకు చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, మాజీ సొసైటీ బ్యాంకు చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, రెడ్యం వెంకటసుబ్బా రెడ్డి, మన్యం శంకర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు ఉమాపతి, భాస్కర్ రెడ్డి, మండలంలోని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మదనపల్లి కి రానున్న రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.

మదనపల్లి ఏప్రిల్ 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి పార్టీ ల అభ్యర్థి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం మదనపల్లికి రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తో కలసి మదనపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా సమావేశం ఏర్పాట్లు ను పరిశీలించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపాన్ని సభా స్థలం గా పరిశీలించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు కు కిరణ్ కుమార్ రెడ్డి మదనపల్లి కి చేరుకొంటారని తెలిపారు. అనంతరం టిడిపి, జనసేన, బిజెపి నాయకులను కలుసుకోవడం తో పాటు మండలాలు వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగె ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాల పై కార్యాచరణ రూపొందించు కోవడం జరుగుతుందన్నారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరం కలసి పనిచేస్తామని పిలుపు నిచ్చారు. కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మరియు స్థానిక నియోజక వర్గాల అభివృద్ధి కి పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన



కార్యదర్శి యల్లం పల్లి ప్రశాంత్, బాలుస్వామి, విద్యా సాగర్, వైశ్యా బ్యాంకు రమణ, శ్రీ రామ రామాంజ నేయులు, పూల మురళి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులు చేపడతాం..

## వెంకటగిరి అభ్యర్థి లక్ష్మీసాయి ప్రియ



నెల్లూరు ఏప్రిల్ 2(తరణం బ్యూరో )తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న నీటిపారుదల పనులను పూర్తి చేస్తామని వెంకటగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ తెలిపారు. సైదాపురం మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆమె నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. సైదాపురం మండలంలోని కమ్మవారిపాళెం గ్రామంలో టిడిపి అద్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వెంకటగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ పాల్గొన్నారు. నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలంటూ అభ్యర్ధించారు. టిడిపి చేపట్టే సంక్షేమ పథకాలకు సంబంధించిన కర పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్ధి లక్ష్మీ సాయి ప్రియ మాట్లాడుతూ...వైకాపా హయాంలో అభివృద్ధి పనులు ఎక్కడా జరగలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే గ్రామం మరియు మండలంలో పెండింగ్ లో ఉన్న నీటిపారుదల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు తానంకి నానాజీ,సుబ్రమణ్యం రాజు, మండల అద్యక్షుడు మోహన్ క్రిష్ణారెడ్డి,పార్ధ సారధి,సురేంద్ర,వెంకటేశ్వర్లు,సుబ్రమణ్యం నాయుడు,రాజశేఖర్ రాజు,సర్పంచి నరస రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్త, వైకాపా నేత పొనక శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు..



నెల్లూరు ఏప్రిల్ 2(తరణం బ్యూరో )పారిశ్రామిక వేత్త మరియు వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో ఉన్న వారి నివాసంలో ఆయన అభిమానులు,పార్టీ నాయకులు,పీ.ఎస్సార్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సమక్షంలో స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మతో కలిసి శివకుమార్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో వైకాపా నేత,పారిశ్రామిక వేత్త పొనకా శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు,పీఎస్సార్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మతో కలిసి శివకుమార్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు,నాయకులు,ఉద్యోగులు పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి వారందరికీ శివకుమార్ రెడ్డి కేక్ ను అందజేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ క్రుతజ్ఞతలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో నాయకులు కోదండ రామయ్య,గోపాల్ యాదవ్,శాంతి, సురేష్ రెడ్డి, చిన్నా, ముని, సాయి, హాషిమ్, ఇమ్రాన్, కబీర్,వాసుదేవ రాజు,తదితరులతో పాటు శివాభి కేబుల్ ఆపరేటర్లు కాళపరెడ్డి,చల్లా శ్యాం ప్రసాద్,మరికొందరు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా , ఓటు హక్కును వినియోగించుకోవాలి

## కడప వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి

## కడప వన్ టౌన్ పరిధిలోనిప్రాంతాలలో

## కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు.



కడప ఏప్రిల్ 2 (తరణం క్రైమ్ రిపోర్టర్)ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి మంగళవారం కడప నగరంలోని వన్ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్. పి.సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, ఆర్టీసీ బస్ స్టాండ్, పూసల వీధి రహదారుల గుండా సి.పి బ్రౌన్ ఆర్చ్ వరకు ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా కడప వన్ టౌన్ సి.ఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు , ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు కడప వన్ టౌన్ సి.ఐ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కడప వన్ టౌన్ ఎస్.ఐలు మధుసూదన్ రెడ్డి, రంగ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం 'షో' అదిరింది..

## నెల్లూరు 39వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

## నారాయణపై వెల్లువలా కురిసిన పూలవర్షం..

## మాజీ మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు ఏప్రిల్ 2(తరణం బ్యూరో )నెల్లూరు నగరంలోని 39 వ డివిజన్ మూలాపేట, అలంకార్ సెంటర్, చమ్మండివారితోట, తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రివర్యులు, టీడీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ నిర్వహించిన ఎన్నికల ప్రచారం అదిరింది. నారాయణపై వెల్లువలా పూలవర్షం కురిసింది. ఎటుచూసిన జన ప్రభంజనంలా అభిమానం వెల్లువెత్తింది. నారాయణకు పార్టీ నేతలు, ప్రజలు గజామాలలతో, దుశ్శాలువాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగునా మంగళహారతులతో నారాయణకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన విక్టరీ సింబల్‌ను చూపుతూ ఎన్నికల వాహనంపై ఆయన ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు అభివృద్దే.. ప్రధాన అజెండాగా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉజ్వల



భవిష్యత్తు అందించేందుకు చంద్రబాబు నాయకత్వంలో అహర్నిశలు పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటింటి పింఛన్లను అడ్డుకుంది టీడీపీనే

## అవ్వాతాతల ఉసురు తగులుతుంది

## వైసీపీ నాయకులు పులి.సునీల్ కుమార్

## బండి. నిత్యానంద రెడ్డి

కడప ఏప్రిల్ 02(తరణంవిలేకరి)మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ ద్వారా హైకోర్టులో కేసు వాలంటీర్ల ద్వారా ఇంటింటి పింఛన్లను అడ్డుకున్నది చంద్రబాబునాయుడనేని వచ్చే ఎన్ని కల్లో 66 లక్షల మంది అవ్వా తాతల, వికలాంగుల, అక్కా చెల్లెళ్ల విశం తుల ఉసురు తగిలి టీడీపీ, జనసేన పార్టీలు కనుమరుగు కాక తప్పదని సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యా నందరెడ్డి, వైసీపీ నాయకులు భూమన రాజేంద్ర నాథరెడ్డిలు పేర్కొన్నారు. వైసీపీ కార్యాలయంలో మంగళవారంఏర్పా టు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ జగన్ వాలంటీర్ల ద్వారా టెన్షన్లా ప్రతి నెల ఒకటవ తేదీన ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేస్తూ వారికి అండగా నిలిస్తే నేడు కోర్టుకు వెళ్లి ఇంటింటి పింఛన్లను నిలిపివేదయం పాపమన్నారు. అవ్వా తాతల ఉసురు తప్ప టీడీపీ, జనసేన తగులుతుందన్నారు. ఇంటి అద్దెలకు కట్టుకోడానికి, మందులు తెచ్చు కోడానికి, నిత్యావసర వస్తువులు తెచ్చుకునేందుకు ఖర్చు చేస్తున్న పింఛన్ సొమ్ము రాకపోవడం తో తీవ్ర ఆవేదనకు గురయ్యారని అన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు మొదటి నుంచి వాలంటీర్ వ్యవస్థపై



లేనిపోని ఆరోపణలు చేయడం, వ్యవస్థను నిర్వీర్యంపించన్లు ఇవ్వకుండా కుట్రకు పావులు కదిపారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఎవరెన్నీ కుట్రలు వన్నినా వైసీపీకి ప్రజల పట్టం కట్టడం తథ్యమని, జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అవుతానే వాలంటీర్లతోనే ఇంటింటికి వెళ్లి అవ్వా తాతలకు పింఛన్ అందిస్తామన్నారు. అవ్వా తాతల శావ నార్ధాలకు టీడీపీ, జనసేన పార్టీలు గల్లంతు కావడం తథ్యమన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడాన్ని అడ్డుకోవడమే కాకుండా మరో పక్క వాలంటీర్ల ద్వారా పింఛన్లు ఇవ్వాలనే నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఖజానా ఖాళీ కావడం వల్లే ఇంటింటి పింఛను ఇవ్వడం లేదని కడప పారమెంటు టీడీపీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి

# వైయస్ఆర్సీపీ ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వకుండా టిడిపి పై తప్పుడు ప్రచారం చేస్తోంది.

## వెంటనే పెన్షన్లు పంపిణీ చేయాలని కోరుతూ ఎంపీడీవో, కమిషనర్ కు వినతి. షాజహాన్ బాషా



మదనపల్లి ఏప్రిల్ 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) వైయస్ఆర్సీపీ ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పంపిణి చేయాలని కోరుతూ మదనపల్లి ఎంపిడిఓ కు మునిసిపల్ కమీషనర్ కు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష ఆధ్వర్యంలో పార్టీ నాయకుల తో కలసి అధికారుల దృష్టి కి సమస్య ను తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేక పోవడం వల్లనే తెలుగుదేశం పార్టీ పైన వైయస్సార్సీపి తప్పుడు ప్రచారం చేస్తోందని తిప్పి కొట్టారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వీఆర్వోల ద్వారా, పట్టణంలో మున్సిపల్ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు వెంటనే పెన్షన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ కావడంతో పెన్షన్ల పంపిణీ చేయలేక ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీపై వైకాపా విమర్శలు చేయడాన్ని ఖండించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండడం వల్లే వాలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయడాన్ని అడ్డుకుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎస్ ఏ మస్తాన్, వేమయ్య, విద్యా సాగర్, శ్రీ రామ రామాంజునేయులు, నాదెళ్ల శివ, నాగూర్ వలి, బ్యాంకు రమణ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# కడప చెన్నై రహదారి నేషనల్ హైవేపై తప్పిన ప్రమాదం

సిద్ధవటం ఏప్రిల్,2 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కడప చెన్నై రహదారి నేషనల్ హైవేపై భాకరాపేటలో మంగళవారం పెను ప్రమాదం తప్పింది తిరుపతి వైపు నుండి కడప కు వెళ్తున్న వాహనంపై చెట్టు పడడంతో పెను ప్రమాదం తప్పింది ఆ ప్రాంతంలో జన సందోహం లేక ప్రమాదం తప్పింది జెసిబి యంత్రంతో సహాయ కార్యక్రమాలు చేపట్టారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా గ్రామస్తులు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన చర్యలు తీసుకున్నారు



03.04_Thur-Tharanam 1-8.qxd 4/2/2024 8:36 PM Page 4



# టిడిపి కూటమి అభ్యర్థి మాధవ రెడ్డి ని గెలిపించాలి.

## ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ జిల్లా శాఖ.



కడప కార్పొరేషన్, ఏప్రిల్ 2 (తరణం విలేఖరి) టిడిపి కూటమి రాష్ట్ర నాయకత్వంలోని మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వ పెన్షన్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను పరిష్కరిస్తామని మా రాష్ట్ర ఫన్షనర్స్ పార్టీ అభ్యర్థులైన ప్రెసిడెంట్ సుబ్బరాయన పాలెం కి మరియు జనరల్ సెక్రెటరీ పెద్దన్న గౌడ్ వారికి హామీ ఇచ్చిన సందర్భంగా మా కడప్ జిల్లా ఆంధ్ర పెన్షనర్స్ కడప జిల్లా శాఖ కమిషనర్ గౌరవ సలహాదారుడు టి నారాయణ జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు జిల్లా జనరల్ సెక్రెటరీ సుభాన్ జిల్లా ట్రెజరర్ శంకరయకలిసి అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి మాధవ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తీర్మానం చేసి తెలిపినట్లు పత్రిక ముఖంగా తెలిపారు వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రతినెలా ఒకటవ తారీఖునే ఫంక్షన్ విడుదల చేయాలని డిఎలు ఎప్పటికప్పుడు లేట్ చేయకుండా రిలీజ్ చేయాలని క్వాంటం ఆ పెన్షన్ను 70 సంవత్సరాలు వారికి పది పర్సెంట్ అధికంగా మరియు 75సంవత్సరాలు వారికి 15% ఎక్కువగా మంజూరు చేయాలని అలాగే పిఆర్సి సరైన సమయానికి విడుదల చేయాలని బెనిఫిట్ కూడా పెన్షన్ కూడా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఫంక్షన్లో అందరికీ అన్ని ప్రధాన హాస్పిటల్స్ లో క్యాష్లెస్ ఇన్సూరెన్స్ ట్రీట్మెంట్ జరిగేటట్టు చూడాలని రాబోయే కొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పెన్షనర్లు అధికంగా పాల్గొన్నారు

# ఎన్డీఏ కూటమిఅభ్యర్థికి మద్దతు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ.



కడప కార్పొరేషన్ ఏప్రిల్ 2 (తరణం విలేఖరి) కడప నగరం ద్వారకా నగర్ లోని శ్రీనివాసరెడ్డి నివాసంలో పీహెచ్పీఎస్ మరియు ఎం ఎస్ పి నాయకులు మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టినన్ని సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం కూడా చేపట్టలేదని భవిష్యత్తులో చేయబోరని వారు తెలిపారు మా సంపూర్ణ మద్దతు తెలుగుదేశం అభ్యర్థి మాధవి రెడ్డి గారికి తెలియజేస్తున్నామని సంఘ నాయకులు మరియు పార్టీ నాయకులునాయకులు తెలియజేశారు వికలాంగులు కూడా చంద్రబాబు నాయుడు 6000 రూపాయలు అధికారంలోకి వచ్చిన వెంటనేచెల్లిస్తారని వారుసంతోషాన్ని వెలుగుచ్చారు వైసీపీ పార్టీ ఎన్డీఏ కూటమి గాలిలో కొట్టుకుపోతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విహెచ్పి రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య ఎం ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు కేవన్ రాజు మాదిగ జిల్లా అధికార ప్రతినిధి కే మాతయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నగర కార్యదర్శి పిసుబ్బరాయుడు వీహెచ్పీఎస్ నగర అధ్యక్షుడు ప్రసాద్ ఎమ్మెస్పీ నగర అధ్యక్షుడు నాగరాజు జయమ్మ రాణి ప్రేమలత ఓబులేసు రెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు

# జగన్ పై అభిమానంతో వార్డ్ వాలంటరీ కి రాజీనామా చేసిన విజయ

## ఎంపీ,ఎమ్మెల్యే "విజయ"మే లక్ష్యంగా సంక్షేమ ప్రచారం అభినందించిన బొడ్డేడ శివ



(అనకాపల్లి.ఏప్రియల్ 02,తరణం ప్రతినిధి)నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ సమక్షంలో అనకాపల్లి జీవీఎంసీ 84,వ వార్డు తాకాశి వీధి సచివాలయంవార్డు వాలంటరీ శరగోపం వెంకట విజయ జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో సోమవారం తన వాలంటరీగా రాజీనామా చేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో తనకు ఈ వాలంటరీ ఉద్యోగం వచ్చిన అభిమానంతో జగన్ కోసం ఎలక్షన్లో పనిచేయుటకు వాలంటీర్ గా ఎలక్షన్ కమీషన్ వారి నిబంధనలు మేరకు తనకు అవకాశం లేనందున రాజీనామా చేసి అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మరియు ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు గెలుపు కోసం గడపగడప తిరిగి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వారు గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా బొడ్డేడ శివ మాట్లాడుతూ వాలంటరీ గా కొనసాగమని,రాజీనామా వద్దని వారించిన జగన్మోహన్ రెడ్డి గారి కోసం తను తీసుకున్న ఈ నిర్ణయానికి తాను అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసుపల్లి తాతయ్యలు (భోగలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్),శ్రీధరాల మనోజ్ కుమార్(జిల్లా వాణిజ్యవిభాగం వైస్ ప్రెసిడెంట్) పాల్గొన్నారు.

# 1వ తేదీ పింఛన్లు ఇవ్వలేక మా పార్టీ మీద నిందలు.

## తెలుగుదేశం పార్టీ నాయకులు. మాధవి రెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి

కడప, కార్పొరేషన్ ఏప్రిల్ 2,(తరణం విలేఖరి) అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖజానా ఖాళీ చేస్తూ వారి కాంట్రాక్టర్లకు వాళ్ళ బంధువులకు డబ్బులు చెల్లించి ఖజానా ఖాళీ చేసి ఈరోజు ఒకటో తేదీన చెల్లించాల్సిన అవ్వ తాతలకు వికలాంగులకు వితంతువులకు చెల్లించాల్సిన ఫంక్షను వాలంటీర్ల పేర్లతో నెపం నెట్టి వారికి చేరవేయకుండా జాప్యం చేయడం చాలా దురదృష్టకరమని మాధవి రెడ్డి తెలిపారు ఎన్నికల కోడ్ మార్చి 18వ తేదీన వచ్చిందని అప్పట్నుంచి ముందు అవగాహన లేకుండా ఈరోజు అవ్వ తాతలకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ ఇవ్వకుండా ఆ నెపం టిడిపి వారి పైన నెట్టడం చాలా ఆందోళన విషయమని ఆమె తెలిపారు వాలంటీర్ జీవితంతో ఆడుకుంటూ వాళ్ళని బదనాం చేస్తూ వాలంటీర్లకు మంచి భవిష్యత్తు లేకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్న వైసీపీకి వాలంటీర్లు బుద్ధి చెబుతారని ఆమె తెలిపారు అవ్వ తాతలకు పెన్షన్లు ఇవ్వకుండా తెలుగుదేశం చేసిందని వైసీపీ పార్టీ ఆ నెపం తెలుగుదేశం పార్టీ పైన నెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని వారు చూస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కావాలని వైసిపి నాటకాలు ఆడుతోందని ఆమె విమర్శించారు టిడిపి వాళ్ళు పెట్టినటువంటి ఫ్లెక్సీలు అమ్జద్ భాష వారి షాడోలు చించి వేసి వాటిని లేకుండా చేస్తున్నారని వాటిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎలక్షన్ కమిషన్ కూడా కంప్లైంట్ చేస్తామని ఆమె తెలిపారు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమంటే టిడిపి, టిడిపి టిడిపి అంటే సంక్షేమని మొట్టమొదటిసారిగా టిడిపి సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిందని దివంగత నేత ఎన్టీ రామారావు గారు 30 రూపాయలుమొదట ప్రవేశపెట్టారుతర్వాత చంద్రబాబునాయుడుపురంలో 200 నుంచి ₹2,000 పెంచిన సంగతి అవ్వతాతలు గుర్తుండే ఉంటుందని వారు తెలిపారు



అంతేకాకుండా ఇటీవల జగన్మోహన్ రెడ్డి తన ప్రచారంలో భాగంగా ఫంక్షన్లను టిడిపి ఇవ్వొద్దని అంటుందని ఇవ్వకుండా అడ్డుపడుతోందని టిడిపి పైన నెట్టడం దురదృష్టకరమని ఆయన తెలిపారు టిడిపి అంటే టిడిపి అంటే సంక్షేమని సంక్షేమం అంటే టిడిపి అని ప్రజలందరికీ తెలుసునని ఆయన తెలిపారు ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వం వారి చేతిలో ఉంది కాబట్టి అవ్వదాతలకు వితంతువులకు వికలాంగులకు వెంటనే పెన్షన్లు చెల్లించాలని వాళ్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ అభ్యర్థి మాధవరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి టిడిపి నగర అధ్యక్షులు శివకొండ రెడ్డి క్లస్టర్ రవిశంకర్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి ఓటర్ రుణం తీర్చుకుంటా..!

## నాతో పాటు ఎంపీగా ఝాన్సీనీ గెలిపించండి ఉర్రూతులూగించిన మాస్ లీడర్ "వాసుపల్లి" స్టెప్పులు 39,వ వార్డులో 2వ రోజు గడప గడపకు ప్రచారంలో "వాసుపల్లి"

(విశాఖపట్నం.ఏప్రియల్ 02, తరణం ప్రతినిధి)ఇక్కడి మట్టిలో పెరిగిన తనకి మళ్లీ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడానికి నా దక్షిణ ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు.39,వ వార్డులో రెండవ రోజు గడపగడపకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్ నీ పలకరిస్తూ ఉత్సాహంగా సాగారు.అడుగడుగునా మహిళలు హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు. చిన్నారులు సైతం చేతులెత్తి మొక్కుతూ వాసుపల్లి గణేష్ కుమార్ కు జై కొట్టారు.39 వ వార్డు చేపల మార్కెట్లో తోటి వాడబలిజి కులానికి చెందిన మత్స్యకారులు ఉత్సాహం చూసి గణేష్ కుమార్ స్టెప్పులు వేసి వారిని ఆప్యాయంగా కౌగిలించుకుంటూ మళ్లీ ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యకర్తలతో కలిసి స్టెప్పులు వేసి మాస్ లీడర్ గా ఉర్రూతులూగించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కార్పొరేటర్ లు, స్థానిక నేతలు,మా వైసీపీ శ్రేణుల కుటుంబమంతా కొండంత అండగా నిలబడ్డారన్నారు.ముఖ్యంగా ఇక్కడి స్థానికంగా ప్రజా ఆదరణ పొందిన ద్రోణంరాజు శ్రీనివాస్ కుమారుడున్ని తమ నియోజకవర్గానికి పరిశీలుకలుగా పంపించి రెట్టింపు ఉత్సాహం అందించిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.దక్షిణ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని,ముఖ్యంగా 39



వ వార్డులో ముస్లింలు మత్స్యకారులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎంతో ఆదరణ లభించిందన్నారు. దక్షిణంలో ఖచ్చితంగా వైసిపి జండా ఎగరవేస్తామని, బొత్స ఝాన్సీ కి కూడా అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు నిండు మనసు తో ఆశీర్వచనాలు అందజేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో 39 వ వార్డు మండల అధ్యక్షురాలు, శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, మైనార్టీ సెల్ అధ్యక్షులు ముజీబ్ ఖాన్,సబీరా బేగం, సనపల రవీంద్ర సలీం,వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మీయుని పాడే మోసిన సాయినాథుడు.

## మల్లికార్జున రెడ్డి కి ఘన నివాళిలర్పించిన సాయినాథశర్మ.

కమలాపురం, ఏప్రిల్ 2 (తరణం విలేకరి)ఆత్మీయతకు కులాలు లేవు అభిమానానికి హద్దులు అడ్డుకావని మృతి చెందిన తన ఆత్మీయుని పాడే మోసి నిస్వార్థ సేవకుడిగా పేదల మనిషిగా కమలాపురం నియోజక వర్గ ప్రజా నాయకుడు తెలుగునాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ఆర్ పార్టీ నాయకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ప్రజా మన్ననలు పొందాడు కమలాపురం మండలం చదివిరాళ్ల గ్రామానికి చెందిన సాయినాథ్ శర్మ ఆత్మీయుడు చదివిరాళ్ల అబ్బిరెడ్డి గారి మల్లికార్జున రెడ్డి వయస్సు (50 )సోమవారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందాడు. వెంటనే అప్పటికప్పుడు విషయం తెలుసుకున్న సాయినాథ్ శర్మ దూర ప్రాంతంలో ఉన్నప్పటికీ హుటాహుటిన చదిపిరాళ్ల కు విచ్చేసి మల్లికార్జున రెడ్డి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తనతో ఎంతో సఖ్యత గా కులమత భేదం లేకుండా ఆప్యాయతగా ఉండే మల్లికార్జున రెడ్డి మృతి చెందడం తనకు తీరని వేదన మిగిల్చిందని సాయినాథ శర్మ ఆవేదన చెందారు. దాదాపు మూడు గంటల పాటు మల్లికార్జున రెడ్డి భౌతిక కాయం దగ్గరే ఉండి అంతిమ సంస్కారంలో మల్లి కార్జున రెడ్డి



పాడేమోసి అతనిపై తనకున్న ఆప్యాయతను చాటుకున్నాడు. సాయినాథ్ శర్మ మల్లికార్జున రెడ్డి పాడే మోయడం చూసిన పలువురు ప్రజలు కులమతాలకుతీతంగా అభిమానం అంటే ఇలా ఉండాలని మాట్లాడుకుంటుండడం విశేషం..

# మేమంతా సిద్ధం ఎన్నికల బహిరంగ సభకు తరలి వెళ్లిన 14 వార్డు ప్రజలు.

## సియం బహిరంగ సభ ను విజయం వంతం చేయడం లో మేము సైతం అంటున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా.

మదనపల్లి ఏప్రిల్ 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లెలో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు 14 వార్డు నుండి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి తరలించారు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా. మంగళవారం సాయంత్రం స్థానిక కదిరి రోడ్డు టిప్పు సుల్తాన్ మైదానం లో సియం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బహిరంగ సభ జరిగింది. ఈ సభకు మదనపల్లి పట్టణం 14వ వార్డు శేష్ మహల్ థియేటర్ వద్ద నుండి వార్డు కౌన్సిలర్ షేక్ షబానా తో కలిసి ప్రజలను బహిరంగ సభ కు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఏ కరీముల్లా మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలను జాగృతం చేయడానికి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర ద్వారా వస్తున్న పార్టీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి ముస్లిం మైనారిటీలతోపాటు అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల్లో గెలిపించడానికి మేము సిద్ధం అంటూ మద్దతు ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. కావున 2024 లో తిరిగి 2019 ప్రభంజనం పునరావృతం అవుతుందని దీమా వ్యక్తం చేశారు. ప్రతి



కుటుంబానికి మేలు చేసిన జగనన్న ప్రభుత్వం పట్ల ప్రజలు ఋణం తీర్చు కోవడానికి సిద్ధం గా వున్నారని ఇందుకు బస్సు యాత్ర పొడవున ప్రజల చూపిస్తున్న ఆధరాభి మానాలే నిదర్శనం అన్నారు. మదనపల్లి నియోజకవర్గం లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మరియు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాద్ రెడ్డి ల పర్యవేక్షణ లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ విజయం తధ్యమని పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీలో నూతన కమిటీల నియామకం

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదిషగౌడ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, హాఫీజ్ పెట్, మాదాపూర్, మియపూర్, చందనగర్ డివిజన్ లలో నూతన కమిటీలను నియమించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షుల సమక్షంలో నూతన కమిటీల సభ్యులకు నియామక పత్రాల అందచేత.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏడు డివిజన్ లకు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ నియామక ఉత్తర్వులు అందజేసారు. డివిజన్ అధ్యక్షుల సమక్షంలతో పాటు దాదాపు ప్రతి డివిజన్ నుంచి 50 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించి అందరికీ నియామక పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తల సంక్షేమం కోసం పదవి తీసుకున్నవారు పనిచేయాలని. ప్రజల మధ్యలో ఉంటూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని కోరారు. కష్టపడి పనిచేసే వారికి పదవులు వస్తాయని, అందరికీ గుర్తింపు

ఉంటుందని అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని తెలియజేశారు. మండల కమిటీ తోపాటు అనుబంధాల సంఘాల కమిటీల నియామకం చేపట్టి త్వరలో డివిజన్ ల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని మరింత ముందుకు తీసుకుపోతామని జగదీశ్వర్ గౌడ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ నర్సింగ్ రావు, బలింగ్ యాదగిరి గౌడ్, డివిజన్



అధ్యక్షులు మహిపల్ యాదవ్, జహంగీర్, అలీ, సురేష్ నాయక్, భారత్ గౌడ్, రేణుక, మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జామీర్, ఇలియస్, వీరేందర్ గౌడ్, ప్రభకర్ రెడ్డి, నరందేర్ గౌడ్, తిరుపతి, దినేష్, రవీందర్ రెడ్డి, కాంటెస్టడ్ కార్పొరేటర్ నగేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, సోషల్ మీడియా కోర్డినేటర్ శ్రీహరి గౌడ్, మహిళల కమిటీ అధ్యక్షులు ప్రియదర్శిని, భాగ్యలక్ష్మి,సారా ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూ.ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చందనగర్ ప్రధాన కార్యదర్శిగా లలిత రాణిని నియమించినకాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కు ధన్యవాదాలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ప్రియతమ నాయకుడు జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో పదవులను స్వీకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను. ముఖ్యంగా తెలియజేయడమేమనగా మనము స్వీకరించిన పదవి, చిన్నదా పెద్దదా అని కాకుండా ఇంచార్జి ఆలోచించి పదవులు ఇచ్చినందుకు అందరు సంతోషంగా స్వీకరించాలని నా మనవి. నాకు తగిన పోస్టు ఇవ్వలేదు అని ఎవరు బాధపడకుండా అందరం కలిసి మెలిసి జగదీష్ గౌడ్ అడుగుజాడలలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ శేరిలింగంపల్లి లోని ప్రతి కుటుంబాన్ని కలుస్తూ సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి అందజేస్తూ, అర్హులైన వారిని గుర్తించి ఇంచార్జి జగదీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేయాలని, వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగదీష్ గౌడ్ పేరు నిలబెట్టాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటూ మరొక్కసారి పదవి బాధ్యతలను స్వీకరించిన అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. నామీద నమ్మకంతో నాకు చందానగర్ డివిజన్ ప్రధాన



కార్యదర్శిగా పదవీ బాధ్యతను అప్పజెప్పిన ఇంచార్జి జగదీష్ గౌడ్, సంజీవ్ రెడ్డి, రఘునందన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేసారు.

# డీసీసీ ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డిని నియమించిన అధ్యక్షులకు ధన్యవాదాలు

-చల్లా నర్సింహ్మారెడ్డి
-వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సీఎం, పిసిసి అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి విజగదీశ్వర్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపిన బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సౌకర్యం ఏర్పాటు

## చైర్మన్ రాజూర సత్యం



ఖానాపూర్ ఏప్రిల్ 2(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలోని పలు వీధుల్లో వేసవికాలంలో మంచినీటి కొరత లేకుండా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ రాజురాసత్యం అన్నారు ఈ మేరకు పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మంచినీటి పైపుల సౌకర్యాన్ని పరిశీలించారు 7వార్డ్ వార్డులో చెడిపోయిన బోరు బాగు చేయించి కాలనీవాసులకు నీటి ఇబ్బందులు కలగకుండా కౌన్సిలర్ కిషోర్ నాయక్ సిఫారసు మేరకు పనులు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ఏఈ తిరుపతి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల రమేష్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎంపిపిపై వీగిన అవిశ్వాసం సభ్యులు హాజరు కాకపోవడంతోమల్లి తానే కొనసాగనున్న ఎంపీపీ..రవీందర్ గౌడ్



పఠాన్ చేరు, ఏప్రిల్ 02 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం కాంగ్రెస్ ఎంపిపి రవీందర్ గౌడ్ పై బిఆర్ఎస్, ఎంపిటీసీలు పెట్టిన అవిశ్వాసం విగిపోయింది. సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వసంత కుమారి ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఎంపిపి కార్యాలయంలో అవిశ్వాసంపై సమావేశం ఏర్పాటు చేయగా, కాంగ్రెస్, భారాస ఎంపిటీసీలు గైర్హజరు అయ్యారు. దీనితో ఎంపిటీసీలు ఎవరు రానందున, అవిశ్వాసం విగిందని సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, వెల్లడించారు. మొత్తం మీద భారాస ఎంపిటీసీలు పెట్టిన అవిశ్వాసం వీగడంతో ప్రస్తుతం, కొనసాగుతున్న రవీందర్ గౌడ్, మళ్లీ ఎంపిపిగా కొనసాగనున్నారు.

# "వడదెబ్బ నివారణ పై పోస్టర్ విడుదల"జిల్లా కలెక్టర్ ఆశిష్



నిర్మల్ ఏప్రిల్ 2(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో వడదెబ్బపై పోస్టర్ ను కలెక్టర్ ఆశిష్ శాంగ్వాన్ అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికమౌతున్నందున వడదెబ్బ బారిన పడకుండా ప్రజలందరూ తగు జాగ్రత్త లు పాటించవలెను కోరారు. వడదెబ్బ లక్షణాల గురించి వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీ లో "వడదెబ్బ" గురించి టామ్ టామ్ చేయాలని ఆదేశించారు.ప్రతి ఆశా కార్యకర్త వద్ద, గ్రామ పంచాయతీలో అంగన్వాడి సెంటర్లలో ,ఆరోగ్య ఉప కేంద్రాలలో ఓ.ఆర్.ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

# దేశ ఆర్థిక అభివృద్ధి, ప్రగతి బిజెపి తోనే సాధ్యం.

## .గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, ఏప్రిల్ 02 (తరణం ప్రతినిధి):జహీరాబాద్ పార్లమెంట్ లోని అంథోల్ అసెంబ్లీ నియోజకవర్గం క్రియాశీల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిహొంపి బీబీ పాటిల్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి. ఎంపీ బిబి పాటిల్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోజహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల కన్వీనర్ రవి గౌడ్, ప్రభారి బద్దం మహిపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, అసెంబ్లీ కన్వీనర్ మఠం శేఖర్, అసెంబ్లీ కో కన్వీనర్ సుమన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, రాజశేఖర్ రెడ్డి, మనిక్ రావు, ఉప అద్యక్షులు ముత్తి రెడ్డి, గౌడ్, ఎస్టీ మోర్చా రెడ్యానాయక్, మాజీ జెడ్పీటీసీ బ్రహ్మం, మండలలా నాయకులు నవీన్ గుప్తా, సురేష్ గౌడ్ పందరి, రమేష్, యాదగిరి, ఉపేందర్, శివ చెందర్, శివశంకర్, ప్రవీణ్, నాగరాజు, తదితరులు బీజేపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బీజేపీ పార్టీలో చేరిన ఐన వివి గ్రామాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు, తదితరులు బిజెపి పార్టీలో చేరారు.

# హామీలు నెరవేర్చాలనీ కలెక్టర్ కు జిల్లా బి అర్ ఎస్

## పార్టీ వినతి పత్రం



నిర్మల్ ఏప్రిల్ 2(తరణం బ్యూరో) ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో నిర్మల్ కలెక్టర్ కు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు పండించిన పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని రైతులకు 2 లక్షల రూపాయలు ఒకేసారి మాఫీ చేయాలని నీరు లేక ఎండిపోయిన , ఇటీవల అధిక వర్షాలు వరదలకు నష్టపోయిన పంటలకు పరిహారం కింద ఎకరా 25 వేలు చెల్లించాలని నిర్మల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాం కిషన్ రెడ్డి లోలం శ్యాంసుందర్ పనిందర్రావు జీవన్ రెడ్డి సతీష్ రాథోడ్ రాము నాయక్ రాజ గంగన్న కొక్కుల ప్రదీప్ తో పాటు పలువురు పాల్గొని ఇచ్చిన హామీలను తీర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఘనంగాశ్రీ శ్రీ శ్రీరేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం అలరించిన బోనాలు



ఖానాపూర్ ఏప్రిల్ 2(తరణం బ్యూరో) పవిత్ర ఉత్తరవాహిని గౌతమీ నది గోదావరి తీరాన ప్రతిష్టించిన గౌడ సంఘ ఆధ్వర్యంలోని నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం (శ్రీ రామ్ నగర్)లో శ్రీశ్రీశ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ ఎనిమిదవ జాతర మహోత్సవం ఘనంగా ముగిసింది గత నెల 26 నుండి ఏప్రిల్ 2 మంగళవారం వరకు సాంప్రదాయ సిద్ధంగా ఎల్లమ్మకు 7 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు ,పుట్టదని గంగా స్థానం రేణుక ఎల్లమ్మ తరఫున పట్టణంలోని శాంతినగర్ లో గల ముత్యాల పోచమ్మ బోనాలు ఘనంగా మేళతాళాలతో పెద్ద ఎత్తున మహిళలంతా చేరి సమర్పించుకున్నారు ఈ సందర్భంగా పోతరాజుల నృత్యాలు ఖానాపూర్ పట్టణ ప్రజలని ఆకట్టుకున్నాయి మంగళవారంతో అమ్మవారి తంతు సాంప్రదాయ సిద్ధంగా పూర్తికాగా ఆనవాయితీగా సాయంత్రం బోనాలతో పాటు బలిని సమర్పించుకున్నారు ఈ సందర్భంగా వందలాదిమంది గీతా కార్మిక గౌడ సంఘ కుటుంబాలతో పాటు పట్టణంలోని పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారుపద్మశాలి సంఘం తరఫున పట్టు వస్త్రాలుప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి జరిగే రేణుక ఎల్లమ్మ మహోత్సవంలో ఈ ఏడు ఖానాపూర్ పద్మశాలి సంఘం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షులు బిల్లా శంకర్ తో పాటు గడదాసు రవి చరణ్ కట్ట కోల నరసయ్య ఘంటసాల గంగాధర్ జోగు రాజేశ్వర్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు దావత్ -ఈ -ఇఫ్తార్ విందు

## -తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో





వికారాబాద్ ఏప్రిల్ 02 ( తరణం బ్యూరో) కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులు తెలంగాణ శాసనసభ స్పీకర్ సోమవారం నాడు గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో దావత్ -ఈ -ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శాంతి సందేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ముస్లిం సోదరులదే అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితగా వస్తున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి అన్ని మండలాలు , గ్రామాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని తమ ఉపవాస దీక్షను విరమించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ మహమూద్ ఆలం ఖాన్, ముజాఇద్ ఆలం ఖాన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ అజమతుల్లా ఖాన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫహీం భాయ్, చేవెళ్ల ఎంపీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, కిషన్ నాయక్,వహీద్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చైర్మన్.మంజుల రమేష్ అయూబ్ అన్సారీ, ముక్తార్ షరీఫ్,వెంకట్ రెడ్డి, పరుశరామ్ నాయక్,శ్రీనివాస్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆసిఫ్, సర్ఫరాజ్, జాఫర్, కరీం, రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఎంపీ అభ్యర్థి సుగుణ



ఖానాపూర్ ఏప్రిల్ 2(తరణం బ్యూరో) పట్టణంలో గోదారి తీరాన గల శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ జాతరఆఖరి రోజున స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ ఎంపీ అభ్యర్థి సుగుణలు పాల్గొన్నారు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్ వెంకా గౌడ్ రాజేందర్ గౌడ్ రమేష్ గౌడ్ తదితర గౌడ సంఘ సభ్యులతో పాటు ఎమ్మెల్యే వెంటా స్థానిక మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం తోట సత్యం మండల పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ నిమ్మల రమేష్ శ్రీనివాస్ లక్ష్మీకాంతం గంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# మాణిక్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలోపాల్గొన్న బీసీ ఐక్యవేదిక టిజి అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్





పఠాన్ చేరు, ఏప్రిల్ 02 (తరణం ప్రతినిధి):యువ నాయకుడు, అడ్వకేట్ మాణిక్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాణిక్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. తలసీమియా అనే వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకి రక్తదానం చేసి ప్రాణదాతలు మహాత్కార్యాన్ని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐలాపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రతిక్షణం ప్రజా నాయకుడిగా ప్రజాసేవలో, ఇంకా ముందు ముందు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. అడ్వకేట్ గా న్యాయ సేవలో నిమగ్నమై ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ కృష్ణారావు యాదవ్, బిల్డర్ ప్రసాద్ యాదవ్, పాములేటి యాదవ్, నరసింహా యాదవ్, ఏపీ జాతీయ బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి దప్పు కొట్టు హరిబాబు యాదవ్, ఆర్కిటెక్ట్ విజయ్, శివ కుమార్ యాదవ్, మాధవ్ యాదవ్ బిల్డర్, దప్పు కొట్టు కృష్ణ యాదవ్, బిల్డర్ మహేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, శేఖర్ యాదవ్, రాఘవేందర్, శ్రీనివాస్, స్నేహితులు, బంధుమిత్రులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉరకలెత్తిన అభిమానం...

## మదనపల్లె మేమంతా సిద్ధం సభకు కదిలిన రాయచోటి నియోజక వర్గం...







రాయచోటి ఏప్రిల్ 02 తరణం ప్రతినిధి సార్వత్రిక ఎన్నికల ప్రచార నిమిత్తం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె లో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు రాయచోటి నియోజక వర్గం కదిలివెళ్లింది.ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి వెల్లువలావైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,శ్రేణులు తరలివెళ్లారు. సభకు వస్తున్న వారు బస్సులలో జాగ్రత్తలు పాటించి ప్రయాణం చేయాలని ఎప్పటికప్పుడు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తగు సూచనలు,సలహాలు అందచేస్తున్నారు.

# వడదెబ్బ మరియు వడ గాలులకు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దాం

## . డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్



రాయచోటి ఏప్రిల్02 తరణం ప్రతినిధి వడదెబ్బ మరియు వడ గాలులకు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దామని డిస్ట్రిక్ట్ కోఆర్దినేటర్ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మంగళవారం మండలం లోని మెడికుర్తి పి.హెచ్.సి లో నిర్వహిస్తున్నస ఆశ దినోత్సవం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రతలు పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది. దీనివలన మెదడు లోని ఉష్ణోగ్రతలు నియంత్రించే కేంద్రం దెబ్బతిని వడదెబ్బకు గురి అవుతారు. దీనినే హీటెస్ట్రోకె లేదా సన్ స్ట్రోక్ అంటారు.ఇది ప్రమాదకరం మరియు ప్రాణాంతకం. వడదెబ్బ తగలడానికి ముఖ్య కారణాలు 1.శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం 2.శరీరం నీటిని కోల్పోవడం. వడదెబ్బ వల్ల శరీరంలో కలిగే మార్పులు 1.వాతావరణ వేడిమికి శరీరం ఎక్కువ సేపు గురికావడం వల్ల చెమట పట్టి, శరీరంలో లవణాలు తగ్గిపోవడం సంభవిస్తుంది. అధిక ఉష్ణోగ్రతలు ఉన్న ప్రదేశాలు లో ఎక్కువ శ్రమ తో కూడిన పని చేస్తూన్నపుడు నీటిని ,చెమట రూపం లో మన శరీరం కోల్పోతుంది. వడ దెబ్బకు ఎక్కువగా గురి అయ్యే వారు 1.వృద్ధులు 2.గర్భవతులు, బాలింతలు 3.పసిపిల్లలు 4.దీర్ఘకాలిక జబ్బులు తో బాధపడేవారు వడ దెబ్బ లక్షణాలు 1.విపరీతమైన తలనొప్పి,తల తిరగడం 2.అకస్మాత్తుగా శరీర ఉష్ణోగ్రతలు పెరుగుట 3.వాంతులు, విరోచనాలు 4.కలవరింతలు 5.అపస్మారక స్థితి వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు 1.గొడుగు వాడటం, తెలుపు రంగు,పలుచటి చేనేత వస్త్రాలు ధరించడం 2 తలకు టోపీ లేదా తువ్వాలు కట్టుకొనుట 3.వేడి గాలులు తగలకుండా ఇంటి కిటికీలకు, తలుపుల కు తెరలు ఏర్పాటు చేదికొనుట 4.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య కాలం లో బయట తిరగరాదు.

# నెల్లూరు ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి పై వేటు..



నెల్లూరు ఏప్రిల్ 2(తరణం బ్యూరో )ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఐపీఎస్ అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. రాష్ట్రంలో ఐదుగురు ఎస్పీలపై వేటు వేసింది. ఈ క్రమంలో భాగంగానే నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డిపై కూడా ఈసీ చర్యలు తీసుకుంది. సీతారామపురంలో వైకాపా ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి మామ గురవా రెడ్డి పాల్గొన్నారని ఫిర్యాదు అందింది. గురవా రెడ్డి వైకాపాలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు.జిల్లాలో సమాంతర పోలీసు వ్యవస్థను గురవా రెడ్డి నడుపుతున్నారని తెలుగుదేశం పార్టీ నేత వర్ల రామయ్య ఈసీకి ఫిర్యాదు చేయడంతో చర్యలకు ఉపక్రమించింది. కిందిస్థాయి అదికారికి బాధ్యతలు అప్పగించిఎన్నికలకు సంబంధం లేని విధుల్లో తిరుమలేశ్వర రెడ్డిని ఉంచాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎన్నికల ఖర్చులను ఎప్పటికప్పుడు తెలియజేయాలి

## ..జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి పటాన్ శెట్టి రవి



(అనకాపల్లి. ఏప్రియల్ 02, తరణం ప్రతినిధి)జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి పటాన్ శెట్టి రవి అధ్యక్షతన జరిగిన రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం వారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యయాన్ని ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలియజేశారు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 77 ప్రకారం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయు అభ్యర్థికి 95 లక్షలు రూపాయలు,ఏమ్మెల్యే గా పోటీ చేసే అభ్యర్థికి 40 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేయవలసి ఉంటుందని ఈ ఖర్చులన్నింటికి ఎకౌంటు ఉండాలన్నారునామినేషన్ తేదీ నుండి ఫలితాలు వెల్లడించే తేదీ వరకు ప్రతి రోజు ఖర్చులు వివరాలను రిటర్నింగ్ అధికారికి లేదా వ్యయ పరిశీలకులకు రోజువారి నివేదిక అందించాలని సూచించారు,ఆ విధంగా అందించని ఎడల సెక్షన్ 10(ఏ) ప్రకారం తగు చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలియజేశారు అభ్యర్థి ఖర్చులు వివరాలను స్క్రూటీని అయిన తర్వాత రిటర్నింగ్ అధికారి ఖర్చులు వివరాలు బుక్కును అందించడం జరుగుతుందని అందులోని ప్రతి అంశాన్ని క్రోడీకరించాలని అన్నారు,వ్యయ పరిశీలన అధికారి కె గోవిందరాజులు అభ్యర్థులు ఖర్చులు చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ ఇచ్చిన రేట్లను పరిగణలోకి తీసుకోవాలని ఏ అంశానికి ఎంత ఖర్చు పెట్టాలో తెలియజేశారు,పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె ఎన్ శివకుమార్ మాట్లాడుతూ పోస్టల్ ఇంతవరకు త్రివిధ దళాల వారు 3921 మంది అప్లై చేసుకున్నారని ఎన్నికలకు వెళ్లే వివిధ ప్రభుత్వ రంగ సంస్థల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కి దరఖాస్తు చేయాలని వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి నియోజకవర్గం ఎన్నికల అధికారి సమక్షంలో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందిని తెలిపారు..ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ పశు సంవర్ధక శాఖ ఏడి ప్రసాదరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.శ్రీరామ్ మూర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు బిజెపి, కాంగ్రెస్,ఆమ్ ఆద్మీ, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినతి పత్రం సమర్పించిన తెదేపా నేతలు



సిద్దవటం ఏప్రిల్ 2( పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం ఆదేశాలతో మేరకు మండల పరిధిలో ఉన్న వాలంటీర్ల సెల్ ఫోన్స్ తక్షణమే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తీసుకోవాలని అవ్వ తాతలకు గ్రామ సచివాలయ సిబ్బంది చేత నేరుగా వారింటికి వెళ్లి అందజేయాలని వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్య పింఛను తెలుగుదేశం పార్టీ అడ్డుకుంటుందని వైకాపా ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ పింఛన్ అడ్డుకుంటుందని చెప్పడం దయ్యాలు వేదాలు చెప్పినట్టు ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ వాలంటరీ వ్యవస్థ ద్వారా పింఛన్ మంజూరు చేయొద్దని ఆదేశాలు జారీ చేసిందని అంతేతప్ప పింఛన్ మంజూరు చేసింది మొట్టమొదటగా తెలుగుదేశం పార్టీ అని వైకాపా వారు తెలుసుకోవాలని ఆయన అన్నారు రాష్ట్ర వాణిజ్య కార్య దర్శి గంజి సుబ్బరాయుడు తెదేపా నేత జ్యోతి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ యూత్ సభ్యులు పాల్గొన్నారు

03.04_Thur-Tharanam 1-8.qxd 4/2/2024 8:36 PM Page 7



# ఇంటిఇంటికి ప్రచారములో టీడీపీ నాయకులు



కమలాపురం, ఏప్రిల్ 2, (తరణం విలేఖరి) కమలాపురం నగర పంచాయతీలోని గండ్లూరు కాలనీ 5 వ వార్డు కౌన్సిలర్ పరిధిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్ళుతూ వివరిస్తున్న కమలాపురం నగర పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలోకార్యక్రమములో కమలాపురం ఖాదర్ బాషా, దివాకర్ రెడ్డి, గంగవరం ప్రసాద రెడ్డి, రెడ్డి కరీం, రామమునిరెడ్డి, శంకర్ రెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, సూర్య సుబ్బారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, అజమాతుల్లా, శ్రీకాంత్ రాయల్, మెరైన్ ప్రసాద్, దానం, ప్రభాకర్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, రవి శంకర్ యాదవ్, మహమ్మద్ రఫీ, సి.వి సుబ్బారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

# సచివాలయు సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే పెన్షన్ అందించండి..

## ఎంపీడీవో కు వినతి పత్రం అందించిన వల్లూరు మండల టిడిపి నాయకులు.

కమలాపురం, ఏప్రిల్ 1(తరణం విలేకరి)రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు సచివాలయం ద్వారా పెన్షన్లు అందించండి అంటూ వినతి పత్రం అందించిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి లు వారితోపాటు మండల టిడిపి నాయకులు, అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సందర్భంగా వాలంటరీలతో కాకుండా, సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు, వాలంటరీలకు ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు కూడా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిందన్నారు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న వృద్ధులు వికలాంగులు ఇతర పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శుల ద్వారా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించాలని తెలుగుదేశం పార్టీ కూడా కోరుచున్నట్లు పేర్కొన్నారు, మోసం చేయడంలో మాయ మాటలు చెప్పడంలో జగన్మోహన్ రెడ్డిని మంచి పనివాడు అన్నారు, ఓటమి భయంతో వేల కోట్ల రూపాయలు తన సొంత అనుచరుల అకౌంట్ లోకి పంపించుకొని ఖజానా ఖాళీ చేసి, ప్రజలకు మోసపూరితమైన మాటలు చెబుతున్న వైసిపి నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు, ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలవకూడదని ఉద్దేశంతో సచివాలయం సిబ్బంది ద్వారా కార్యదర్శులు ద్వారానైనా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ తెలిపిందన్నారు, చేతగాని పనితనం, ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్న వైసిపి, తెలుగుదేశం పార్టీపై బురద చల్లినట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు, వల్లూరు మండలంలో 9 సచివాలయాలు ఉన్నాయి, అలా సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారులైన వారి ఇంటి వద్దకే



వెళ్లి పెన్షన్ అందించాలని వల్లూరు మండల ఎంపీడీవోను కలిసి వినతి పత్రం అందించి కోరుచున్నట్లు పేర్కొన్నారు, మండల టిడిపి కార్యనిర్వ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, పుల్లారెడ్డిపేట టిడిపి నాయకులు బూచేపల్లి రామమోహన్ రెడ్డి, మండల టిడిపి బీసీ నాయకులు ఓబులేష్ యాదవ్, నిమ్మకాయల రమణారెడ్డి, మల్లీజర్జున రెడ్డి, రాజేష్, సద్దాం హుసేన్, అబ్దుల్ రసూల్, సురేంద్రనాథ రెడ్డి, ఇసుకపల్లి టిడిపి నాయకులు వెంకట సుబ్బారెడ్డి, మహబూబ్ తార, మాధవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రక్త దానము చేస్తే ప్రాణదానం చేసినట్లే డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్



రాయచోటి ఏప్రిల్02 తరణం ప్రతినిధివేసవి కాలములో రక్త కొరత త్రివరంగా ఉంది కావునా రక్తదానం చెయ్యడానికి ముందుకు రావాలి రక్తదానంపై అపోహలను విడనాడాలి...రక్తదానానికి ముందుకు రావాలి...హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ తెలుగు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ అన్నమయ్యా జిల్లా రాయచోటి కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో పట్టణానికి చెందిన సుమియా అనే గర్భిణీ రక్తహీనతతో బాధపడుతున్నడంతో వారికి అత్యవసరంగా (Oo) రక్తం రక్తనిధి కేంద్రాలను లభించకపోవడంతో వ్యాపారవేత్త మనోజ్ గారిచే స్వచ్చందగా రక్తదానం చెయ్యడానికి ముందుకు రావడం అభినందనీయము అని ప్రముఖ సంఘా సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికీ రక్తదానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, బలహీనంగా అవుతామనే అపోహలు ఉన్నాయని,రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటివి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో సర్వేల ద్వారా తెలిసిందని,ప్రతి ఒక్కరూ రక్తదానకి ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతకు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అబూజర్,ఖాళీద్ మరియు రక్తనిది సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విచారణలో జాప్యాన్ని సహించేది లేదు

- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం,
- పెద్ద కూతురు లక్ష్మి ప్రసన్న కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- కేసు విచారణలో జాప్యం వీడకపోతే ఆందోళన తప్పదు
- బి మాధవ స్వామి, పిల్లలమర్రి నాగేశ్వరరావు
- ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్య దర్శి

ఒంటిమిట్ట ఏప్రిల్ 02 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, కూతురు వినయ ఆత్మహత్యకు కారకులైన రెవిన్యూ అధికారులు, అధికార పార్టీ నేతల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ జరిపించి శిక్షించాలని, కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, పెద్ద కూతురు లక్ష్మీ ప్రసన్నకు ప్రభుత్వ ఉద్యోగం, వారి భూమి వారికే ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోకపోతే ఆందోళన తప్పదని మంగళవారం స్థానిక మాధవరం లోని బాధిత కుటుంబాన్ని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి మాధవస్వామి, పిల్లలమర్రి నాగేశ్వరరావు పరామర్శించి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప లో అధికారులు అధికార పార్టీ నేతల భూ ధన దాహానికి అమాయక కుటుంబం బలి కావడం విచారకరమన్నారు. చనిపోయి వారం రోజులు దాటిన పోలీసులు రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టకపోగా కేసును నీరుగార్చెందుకు, సుబ్బారావు పై అసత్యపు విష ప్రచారాన్ని చేస్తూ చేనేత కుటుంబం పై కర్కశంగా వ్యవహరిస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. మృతుడు సుబ్బారావు తండ్రి చలపతి సోమశిల ప్రాజెక్టు నిర్మాణం కోసం అట్లూరు మండలంలోని భూములు ఇల్లు త్యాగం చేసి, ఒంటిమిట్ట మండలంలోని మాధవరం గ్రామంలో నివాసం ఉంటూ, ఒంటిమిట్ట గ్రామ పొలంలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ, రెవిన్యూ రికార్డుల్లో కూడా నమోదు చేయించుకున్న చలపతి కరోనా సమయంలో చనిపోగా తన రెండో కుమారుడైన సుబ్బారావు తన తండ్రి బాధ్యతలు అన్ని తన భుజానికి ఎత్తుకొని జీవించే వారన్నారు. సుబ్బారావు ఇద్దరూ కుమార్తెల చదువు, తమ్ముడు వివాహం ఆర్థిక సమస్యలు ఒకవైపు, అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి మరోవైపు రావడంతో తన తండ్రి ద్వారా సంక్రమించిన ఏకైక ఆస్తి మూడు ఎకరాల భూమిని విక్రయించైన అప్పులు తీర్చుకుందాం అన్న ఆశపై మండల తహసిల్దారు, స్థానిక వైసీపీ నాయకులు కుమ్మక్కై తన తండ్రి చలపతి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద నమోదు చేయడం అనేక పర్యాయాలు రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడం, లక్షల రూపాయలు లంచాలు ఇచ్చిన స్పందించకపోవడం వంటి కారణాలతో ఆత్మహత్యకు అధికారులే కారణమయ్యారన్నారు. సదరు భూమి పక్కనే నాలుగు లైన్ల రహదారి నిర్మాణం



జరగడం వీరి అనుభవంలో ఉన్న భూమి విలువ పెరగడం వల్ల అధికారులు అధికార పార్టీ నేతలు ఒక ప్రణాళిక అబద్ధంగానే భూమి వివరాలు నమోదు చేయడంలో భారీ అక్రమాలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, అసైన్డ్, దేవాదాయ, ఈనామ్ భూములను ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకునే డీకేటి మాఫియా దుర్మార్గాల తో సామాన్య పేద మధ్యతరగతి ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం మాఫియా కొమ్ముకాస్తుందన్నారు. అధికారులు చేసిన తప్పిదాలకు బాధితులు అనేక పర్యాయాలు విన్నవించిన లెక్క చేయకపోతే బాధితులపై భౌతిక పరిస్థితులు తీవ్ర ప్రభావం చూపి ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్నవారు రెవిన్యూ వారిపై వ్రాసిన మరణ వాంగ్మూలాన్ని ప్రాతిపదికగా తీసుకొని పూర్తిస్థాయి విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, పెద్దకూతురు లక్ష్మి ప్రసన్న కు ప్రభుత్వ ఉద్యోగం, వారి భూమి వారికే ఇవ్వకపోతే ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. సంఘటన జరిగి వారం దాటిన ఇంతవరకు పోలీసులు రెవెన్యూ అధికారులు ఎలాంటి విచారణ చేపట్టకుండా అధికారులను, అధికార పార్టీ నేతలను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని అందుకోసం సుబ్బారావు కుటుంబం పై అసత్యపు విష ప్రచారాన్ని చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బారావు కుటుంబానికి జరిగిన అన్యాయం మరో చేనేత కుటుంబానికి జరగకుండా ఉండాలంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, కుటుంబాన్ని ఆదుకోవాలని అందుకోసం రాష్ట్రస్థాయిలో చేనేత సంఘాలను సమీకరించి పోరాటానికి సమాయత్తం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం తరపున 10000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏ పి మహిళా సమాఖ్య బషీరునిస, ఏ ఐ వై ఎఫ్ గంగా సురేష్, చేనేత కార్మిక సంఘం గొట్టుముక్కల బాలాజీ, అమూజుల హరి, బత్తుల గిరిబాబు, గాజువల్లి వెంకట కృష్ణారావు, నీలూరి లక్ష్మయ్య, పల్లా వరప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి యానాదయ్య, మున్ని తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీలో భారీగా నగదు తరలింపు.... పట్టుకున్న ద్వారకా పోలీసులు




(విశాఖపట్నం.ఏప్రియల్02, తరణం ప్రతినిధి)అనుమానాస్పదంగా ద్వారకా నగర జంక్షన్ లో స్కూటీలో భారీగా నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ద్వారకా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.స్థానికంగా కలకలం సృష్టించిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ. లక్ష దాటి నగదును తరలించరాదని నిబంధన ఉంది.ఈ నేపథ్యంలో ద్వారకా నగర్ మొదటి లైన్ జంక్షన్ వద్ద ఇద్దరు వ్యక్తులు స్కూటీలో భారీగా నగదును మంగళవారం తరలిస్తున్నట్టు స్థానిక పోలీసులకు సమాచారం అందింది.దీంతో ద్వారక సిఐ రమేష్, సిబ్బందితో అక్కడికి చేరుకొని స్కూటీలో నగదు తరలిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకొని, స్కూటీని నగదును స్వాధీనం చేసుకున్నారు.అయితే ఈ నగదును సీతంపేట,గణపతి ఆలయం సమీపంలోని చిట్ఫండ్ కంపెనీ నుండి డ్రా చేసి తీసుకుని వెళ్తున్నట్టు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు పోలీసులకు చెప్పినట్టు సమాచారం.డ్రా చేసి నగదు రూ.52 లక్షలని తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్నామని, వివరాలు తెలియజేస్తామని ద్వారకా సిఐ రమేష్ అంటున్నారు.ద్వారక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

## .డి.పి.ఎమ్.ఓ.డాక్టర్ రియాజ్బెగ్

రాయచోటి ఏప్రిల్02 తరణం ప్రతినిధి ప్రజలను చైతన్యవంతులను చేసి వడదెబ్బ మరణాలు జరగకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డి.పి.ఎమ్.ఒ డాక్టర్ రియాజ్బెగ్ అన్నారు.వాతావరణంలో ఎండ వేడిమి పెరిగినందున ప్రజలను చైతన్యవంతులను చేసి వడదెబ్బ మరణాలు జరగకుండా కాపాడదామని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ రియాజ్బెగ్ అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మొదటి మంగళవారం జరిగే ఆశాడే సమావేశాల్లో భాగంగా చాకిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న సమావేశాన్ని డి.పి.ఎమ్.ఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి డి.పి.ఎమ్.ఓ మాట్లాడుతూ వడదెబ్బ లేదా ఎండ దెబ్బ గురించి తెలుపుతూ ఎక్కువ ఉష్ణోగ్రతల తాకిడికి గురైన కారణంగా శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని,చాలా వేడియైన వాతావరణం లేదా చురుకైన పనుల వలన కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందని ఆయన వివరించారు.వడదెబ్బ సమయంలోఅధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువగా గురికావడం వల్ల వేడి అలసటకు దారితీస్తుందని,ఇది వేడి తిమ్మిరి మరియు వడదెబ్బకు దారితీస్తుందని తెలిపారు.హైపర్ థెర్మియా అంటే సాధారణ శరీర ఉష్ణోగ్రత కంటే ఎక్కువ కలిగించే వేడికి ఎక్కువ కాలం గురికావడం వల్ల శరీర వేడిని నియంత్రించే



సామర్థ్యం తీవ్రంగా తగ్గడమని,శరీర ఉష్ణోగ్రత 40.6ీ%జ% లేదా అంతకంటే ఎక్కువకు చేరుకునే వేడిమి యొక్క అత్యంత తీవ్రమైన రూపన్ని వడదెబ్బ అంటారని తెలిపారు.హైపర్ థెర్మియాతో పాటు మారిన మానసిక ప్రవర్తన, చెమట, వికారం మరియు వాంతులు, ఎర్రబడిన చర్మం, వేగవంతమైన శ్వాస, అధిక హృదయ స్పందన రేటు లేదా తలనొప్పి వంటివి వడదెబ్బకు సూచికలని,ఒకవేళ వడదెబ్బ తగిలిన వెంటనే తగిన జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.

# జన నీరాజనాల మధ్య

**అన్నమయ్య జిల్లాలో కొనసాగిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర.**

**జగనన్నకు అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు.**

**సమస్యలను వింటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగిన నేత.**



మదనపల్లి ఏప్రిల్ 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకల చెరువు నుండి మదనపల్లె వరకు దారి పొడవున ప్రజలతో మేమంతా సిద్ధం యాత్ర కిక్కిరిసి దర్శనమిచ్చింది. మంగళవారం ఆరవ రోజు కొనసాగిన జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర కు జన నిరాజనాలు పలికారు. దారి పొడవున వైయస్సార్సీపి పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి అడు గడుగున ప్రజలు ఘన స్వాగతం పలికారు. బస్సు యాత్ర లో ప్రజలకు జగనన్న అభిమానం చేస్తూ ముందుకు సాగారు. చీకటిమాను పల్లి నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర బురకాయలకోట గొల్లపల్లి అంగళ్ళ మీదుగా కదిరి రోడ్డు పైన మదనపల్లి కు చేరుకుంది. ఇసుక వేస్తే రాలనంతగా జనం జగనన్న మేమంతా సిద్ధం బస్సు యాత్రలో మమేక మయ్యారు. రాజన్న పాలనను మరిపిస్తూ, నవరత్నాలు తో సరికొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూ మాటా మంతి కలుపుతూ వారి సమస్యలను ఆలకిస్తూ భరోసా ఇస్తు ముందుకు సాగారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పరెడ్డి, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి లు బస్సు యాత్రలో సభ వద్దకు సాయంత్రం 5.30 గంటలకు చేరుకొన్నారు. దీంతో సభ ప్రాంగణం మొత్తం ఇసుకేసే రాళ్లనంత జనాలతో నిండిపోయింది.

## మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని కలసిన కుప్పాల



సిద్దవటం ఏప్రిల్ 2(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని సిద్ధవటం మండల టిడిపి నేత కుప్పాల వెంకటసుబ్బయ్య సోమవారం రాత్రి కలికిరిలోని తన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్,గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటి రెడ్డి, జనార్దన్ రావు పాల్గొన్నారు

# టిడిపి ప్రభుత్వంలో పెన్షన్లు పంచలేదా

**-వైసీపీ నేతలు టిడిపి మీద బురదజల్లడం మానుకోవాలి**

**-పెన్షన్లు పంచడానికి డబ్బులు లేక టిడిపి పై నిందలు వేస్తున్న వైసీపీ ప్రభుత్వం**

**-మైనారిటీలను అణగదొక్కిన ఘనత శ్రీకాంత్ రెడ్డిదే**

**-టిడిపి మైనారిటీ నాయకులు చెన్నూరు అన్వర్ భాష**



అన్నమయ్య ఏప్రిల్ 2 (తరణం బ్యూరో) తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజలకు పెన్షన్లు పంచలేదా అని టిడిపి మైనారిటీ నాయకులు చెన్నూరు అన్వర్ భాష వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వైసీపీ నాయకుల ఆగడాలు ప్రజలు గమనిస్తున్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు.తెలుగు దేశం పార్టీనాయకుల పై బురదజల్లడం వై సిపి నాయకులకు ఆనవాయితీ గా మారిందన్నారు.ప్రజలకు పెన్షన్లు పంచడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులేక తెలుగుదేశం పార్టీ నాయకులపై నిందలు వేస్తున్నారన్నారు.రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో నిరూపించాలని శ్రీకాంత్ రెడ్డికి సవాల్ విసిరారు.గత 15 సంవత్సరాలగా ఎమ్మెల్యే ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటి ప్రజలకు చేసిన మే లు శూన్యమన్నారు.మైనారిటీ సీనియర్ నాయకులు సలావుద్దీన్ చైర్మన్గా ఉన్న సమయంలోనరకం చూపించిన ఘనత రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి దేనన్నారు.ఈ విషయాన్నీ ముస్లిం మైనారిటీ సోదరులు ప్రతి ఒక్కరూ గమనించి త్వరలోజరగనున్న ఎన్నికల లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి సైకిల్ గుర్తు కు ఓట్లు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో తెలుగుదేశం పార్టీ అధికారంలో కి రాగానే మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి చేత లలో చూపిస్తారని హామీ ఇచ్చారు..ఓ కార్యక్రమం లో టిడిపి నాయకులు కోడి శీను, ముస్లిం మైనారిటీ హక్కు ల పరి రక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సగీర్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి.



మదనపల్లె ఏప్రిల్ 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి ని అధిష్టానం ప్రకటించింది. మంగళవారం ఏఐసిసి,ఏపీసిసి రాష్ట్రవ్యాప్తంగా ఎంపీ,ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి పేరును ఖరారు చేసింది. మల్లెల పవన్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువయ్యారు. అంతేకాకుండా పలు ఆలయాల నిర్మాణానికి తనవంతు సహాయ, సహకారాలు అందించారు. నియోజకవర్గంలో ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసింది. ఇందులో భాగంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుట్రలు, కుతంత్రాల కూటమి ని తిప్పి కొట్టండి.

**పేదల వ్యతిరేకులు, పెత్తందారులను ఓడించండి.**

**ఎన్నికల్లో డబుల్ సెంచరీ సీట్లను కైవసం సాధిస్తాం.**

**సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైయస్సార్సీపీని గెలిపించండి.**

**అవ్వ తాతలకు ఇంటి వద్ద పెన్షన్ అందకుండా చేసిన పాపం టిడిపిదే.**

**అన్నమయ్య జిల్లాలో వైసిపి అభ్యర్థులను గెలిపించండి**

**.మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్మోహన్ రెడ్డి.**



మదనపల్లె ఏప్రిల్ 2, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : సంక్షేమ పథకాలు యధావిధిగా మీ ఇంటికి చేరాలంటే వైయస్సార్సీపి గెలిపించండని, నిరుపేదల వ్యతిరేకులు, పెత్తందారులను ఓడించండని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం, టిప్పు సుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నిసార్ అహ్మద్, కోరుముట్ల శ్రీనివాసులు, మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, గంట నరహరి, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, జడ్పిటిసి ఉదయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, వైస్ చైర్మన్లు జింకా వెంకటాచలపతి, నూర్ అజాం, జేసిఎస్ ఇంచార్జిలు అనంత మునిశేఖర్, బాబాజాన్,నాగరాజు,యువ నాయకులు బి.శశాంక్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ మదనపల్లెలో కనిపిస్తున్న ప్రజాభిమానం, జనసముద్రాన్ని తలపిస్తోందన్నారు సీఎం జగన్. పేదల వ్యతిరేకులను, పెత్తందారులను, ప్రతిపక్ష కూటమిని ఓడించాలన్న సంకల్పంతో తరలివచ్చిన సమరయోధుల సముద్రంలా కనిపిస్తుందని తెలిపారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే మరో ఆరు వారాల్లో జరగబోయే కురుక్షేత్రం సంగ్రామంలో పేదల పక్షాన,పేదల భవిష్యత్తు కోసం భవిష్యత్తులో గొప్ప విజయం కళ్ల ఎదుటే కనిపిస్తుందన్నారు.చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేదన్నారు.ఇంటింటికి మంచి చేశామని, ప్రతి గ్రామానికి మంచి చేశామని,ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతన్నామని తెలిపారు.అధికారం కోసం గుంపులుగా తోడేళ్లుగా జెండాలు జత కట్టి అబద్ధాలతో వస్తున్నారని ప్రతిపక్ష కూటమిని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం ఏ ఒక్కరికీ లేదని దుయ్యబట్టారు. ఒక్కడిపై ఇంతమంది ఎలా దాడి చేస్తున్నారో చూడాలని కోరారు. ఎన్ని పార్టీలు ఏకమైనా విజయం వైకాపాదే ఎంతమంది జతకట్టి వచ్చినా వాళ్లకు తెలియని విషయం ఏంటంటే,99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థి పరీక్షలకు భయపడుతాడా?. అటు వైపు గతంలో పరీక్షలు రాసి 10 మార్కులు కూడా తెచ్చుకొని వారు ఉన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత,బైబిల్,ఖురాన్లా భావించి 99 శాతం హామీలు నెరవేర్చిన మీ జగన్ ఉన్నారని పేర్కొన్నారు . విలువలు,విశ్వసనీయత లేని వారు 30 పార్టీలు కలిసి వచ్చినా భయపడతామా మేము మంచి చేయకపోతే ఇంతమంది కలిసి మాపై పోటీ చేస్తారా?. 10 శాతం హామీలు కూడా నెరవేర్చలేని చంద్రబాబు మా ముందు నిలబడగలరా. విపక్షాల పొత్తులు చూసి ఎవరూ భయపడటం లేదుమనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాం. ఇంటింటికి వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు మనకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. పాలనలో వినూత్నమైన మార్పులు తీసుకొచ్చామని సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధిని చేకూర్చామన్నారు. 2014 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు.మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు పశుపుపతి రూపంలో ప్రజలకు తప్పుడు హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. విశ్వసనీత,విలువలకు మేము ప్రతినిధులమని, మోసం,నయవంచన,కుట్రలు,కుతంత్రాలకు చంద్రబాబు, పవన్ ప్రతినిధులుగా ఆయన అభివర్ణించారు. రైతులు,మహిళలు,విద్యార్థులు,కార్మికులు జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో 175/175 అసెంబ్లీ స్థానాలు,25/25 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని డబుల్ సెంచరీ కొట్టడం ఖాయమన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎంపీ మిథున్ రెడ్డిని,మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ లను తిరుగులేని మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.నిస్సార్ అహ్మద్ ఓ సామాన్య ఉద్యోగాన్ని అతనికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించామని, ఆశీర్వదించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అలాగే అన్నమయ్య జిల్లాలో ఇతర ఎమ్మెల్యే అభ్యర్థులను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూముల ఏర్పాట్లు

**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్ దినేష్ కుమార్,**



ఒంగోలు ఏప్రిల్ 02 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూముల ఏర్పాట్లకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్ దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు.ార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు జిల్లాకు సంబంధించి రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ ముందస్తు ఏర్పాట్లను మంగళ వారం ఉదయం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి లతో కలిసి పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. జిల్లాకు సంబంధించి అన్నీ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ఒకే ఆవరణలో ఉన్నందున ఆయా నియోగాజకవర్గాల ఓట్ల కౌంటింగ్ కు వేరు, వేరు సముదాయాలలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత లేఔట్ ను పరిశీలించారు. పోలింగ్ పూర్తయిన తరువాత వచ్చే ఈవీఎం,లు ఇతర స్టాట్యూటరీ సామాగ్రిని స్వీకరించేందుకు రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఇందుకు సంబందించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు అధికారులు వివరించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ అనంతరం వచ్చే ఈవీఎంలు మరియు ఇతర ఎన్నికల సామాగ్రిని ఒంగోలు సమీపన ఉన్న రైజ్ ఇంజనీరింగు కళాశాలలోని స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్ పి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ అనంతరం వచ్చే ఈవీఎంలు , ఇతర ఎన్నికల సామాగ్రిని ఒంగోలు సమీపన ఉన్న రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరుగుతుందని, ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచల భద్రత విధానం, హైవే, పరిసరాల ప్రాంతాలలో సెక్యూరిటీ ని పటిష్టంగా ప్లాన్ చేయడం జరుగుతుందని, నియోజకవర్గాల వారీగా ఎన్నికల సిబ్బంది ఈవీఎంలను సేఫ్ డిపాజిట్ చేసేలా అన్ని సమన్వయంతో పకడ్బందీగా ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు, కొండపి సుబ్బారెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.